ప్రజాభూమి

## పలాస కాశీబుగ్గ లో భారీ ద్విచక్ర వాహన ర్యాలీ

ప్రజాభూమి పలాస:

జాతీయ రహదారి భద్రత మహోత్సవంలో భాగంగా పలాసలో రవాణా శాఖ అధికారి స్థానిక కాశీబుగ్గ పలాస పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ జాతీయ రహదారి భద్రత మహోత్సవాల్లో భాగంగా వాహనదారులకు హెల్మెట్ సీట్ బెల్ట్ వాడకం వల్ల గల ప్రయోజనాలను మొబైల్ ఫోన్ డ్రైవింగ్ వల్ల కలిగే ప్రమాదాలను అవగాహన కల్పించారు.



# కార్పొరేషన్ లో రాబందులు పడ్డాయోచ్..

(రామమోహన్ రెడ్డి,సంపాదకులు)

"కాదేదీ కవితకు అనర్హం అని పూర్వం అనేవారు" కానీ ఇప్పుడు అతి స్వామి భక్తి పైత్యంగా ప్రకోపించి కాదేదీ కలం కి అనర్హం అని కొత్తగా అనాల్సి వస్తోంది. ఎందుకు అలా అనవలసి వస్తోంది అంటే మితి మీరిన దనదాహం విచ్చలవిడి లంచాలకోసం లాలూచీ వ్యవహారాలు ఎక్కువగా కావడంతో బెజవాడ కార్పొరేషన్ లో రాబందుల్లా పీక్కుతినే వారు ఎక్కువగా ఉండటం ప్రధాన సమస్య గా మారింది.

జీతాలు మాత్రం ప్రజల రక్తాన్ని చెమటగా మార్చి పన్నుల రూపం చెల్లిస్తు విధానం లో తీసుకుంటూ ఆ ప్రజలకు మంచి చేయాల్సిన అధికారులు మంచి చేయక పోగా ముంచే పనులు చేస్తుంటే కార్పొరేషన్ కంపుకొడుతోంది. ముఖ్యంగా పట్టణ ప్రణాళిక విభాగంలో పనిచేసే ప్రధాన అధికారి పై ఇప్పటికే అనేక వాస్తవ కథనాలు వెలువడుతున్న విచారణ సైతం లేకుండా విచ్చల విడిగా అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇస్తూనే ఉండటం గమనార్హం. గత ప్రభుత్వ హయాంలో నాటి సకల శాఖామంత్రి సహకారంతో సీటెక్కిన ప్లానర్ పక్కా ప్లాన్ ప్రకారం వైసీపీ నేతల కనుసన్నల్లోనే అన్ని అక్రమ కట్టడాలు ప్రోత్సహిస్తూ పబ్బం గడుపుకుంటుంటే ఆడిగేనాదుడు ఈనాటికి కరువయ్యారు. ఆనాడు అనేక సత్యా అసత్యాలు ,అనేక వాయిస్ లు అండగా ఉన్నాయని వారికి అనుకూలంగా ఉంటే అద్భుతం లేకుంటే అడ్డగోలుగా కూలగొట్టడం లాంటివి చేసి అడ్డు అదుపు లేకుండా అడ్డ దిడ్డంగా నాకింత నీకింత అన్నట్లు వాటాలు కూడా పంచుకున్నరనే ప్రచారం జోరుగా సాగింది..ఇప్పటికి సాగుతూనే ఉంది.

అయితే ఈ కార్పొరే షన్ లో పశ్చిమ నియోజకవర్గ స్థాయిలో వచ్చిన వస్తున్న అవినీతి కథలు ఇతర నియోజకవర్గ స్థాయిలో రాకపోవడం కూడా ఒకింత అచ్చర్యం కలిగిస్తోంది. దీనికి కూడా కారణాలు లేక పోలేదు.భవాని పురం ఏరియా లో ఉన్న వైసీపీ కార్పొరేటర్ లలో ఒక కార్పొరేటర్ కీలకంగా వ్యవహరిస్తూ ప్లానింగ్ విభాగంలో చక్కగా సుతిమెత్తగా చక్రం తిప్పుతూ సంచులు నింపుకోవడం జరుగుతూ ఉన్న తీరులో సత్యమేది అసత్యమేది అని అంటుండగానే అప్పటికే కొన్ని వాయిస్ లు కార్పొరేషన్ లో సత్యాన్ని అసత్యం చేసి సంచులు నింపుకుంటూ ఎవరైనా చూసి ప్రశ్నించడమో కొంత పేరు తెచ్చుకుంటే ఓర్వలేక ఒకరిపై ఒకరు బురద జల్లుకునే స్థాయి కి దిగజారి ఆఖరికి భవాని పురం పోలీస్ రికార్డుల రూముల్లో అందరి చరిత్ర దాయబడి ఉంది ఇలా ఒకరిలో ఒకరు తన్నుకు చస్తున్న తరుణంలో అక్కడికి ఓ పెద్ద అవినీతి తిమింగలం లాంటి అవినీతి అధికారి అర్ధరూపాయి జీతం లేకుండా ఉద్యోగం చేయడానికి ముందుకు వచ్చారు.

జీతం ఎంత రాబడి ఎంత అన్న లెక్కలు సరిచూసుకుని అక్రమ నిర్మాణాలలో అడ్డగోలు గా భార్గవుడు అండగా ఓ ఓ ప్లానర్ ఉండగా సత్యా అసత్యాలు అండగా ఈ అవినీతి కి అండగా కొన్ని వాయిస్ లు తోడవ్వగా ప్రపంచాన్ని కరోనా ఎంత త్వరగా చుట్టేసిందో అంత కంటే వేగంగా అక్రమ నిర్మాణాలకు ఏసీపీ డీసీపీ లు కూడా అక్కర లేకుండా హోటల్ గదులే నిలయంగా అనుమతులు మంజూరు చేసి కార్పొరేషన్ ను ముంచి మంది సొమ్ముతో రాచ మర్యాదలు చేయించు కుని పోతే ఈ వ్యవహారం వెనుక ఓ వైసీపీ కార్పొరేటర్ సిటీ ప్లానింగ్ అధికారి సినిమా చూస్తూ సంచులు సర్దుబాటు చేసుకుంటూ కాలాన్ని సాగదీశారు.సరే సకల శాఖ మంత్రి ఆశీర్వదించారు సకల ము దోచుకున్నారు బాగుంది.కూటమి ప్రభుత్వం వచ్చింది కూటమి ప్రభుత్వం లో కూడా కట్టడాలు జరుగుతున్నాయి ఆ కట్టడాలు చూడడానికి ఓ వేణుమాధవుడు వచ్చాడు.

కానీ పై ప్రసాదం బలంగా పనిచేసిందో లేక నాటి ప్రసాదం తాలూకు ఏదయినా ఉందో ఈ వేణు గానం కూడా మౌనమై మెత్తగా ఉంటుంటే మేడమీద మేడ లేస్తూనే ఉన్నాయి. ఇలా ఉన్న తరుణంలో ననాదేముంది నాకు ఆవేశం కోపం కశి ఉంది నాటి లాగా నా వాటా నాకు రాలేదని నేనేమి చేయాలి అంటూ పై ప్రసాదం ఫోన్ లో అంటుంటే పక్కున నవ్వొస్తోంది ఈ నాటకాలు చూసి. దీనిని బట్టి చూస్తే మారింది ప్రభుత్వమే కానీ పాలన కాదు పాత సీసాలో కొత్త సారా పోసినట్లు కూటమి ప్రభుత్వం ఉందా అన్న స్థాయికి దిగజార్చి ప్రజల దృష్టిలో ప్రభుత్వ ప్రతిష్ట దిగజార్చి వీరి పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తుంటే కూటమి నేతలు కూడా కుదెలవుతున్నారు.

# పాపారావు పాపాలు..!

మొదటిపేజీ తరువాయి

దాపురించిందంటే ఎక్కడ లోపమన్నది ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతయినా ఉంది. ఇలాంటి సంఘటనలు నగర కమిషనరేట్ పరిధిలో కొని స్టేషన్ పరిధిలో జరుగుతుండగా ఇప్పటికే దేశ వ్యాప్తంగా పేరు తెచ్చుకున్న ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ మరొక్క సారి వివాదాలకు దారితీయడం అంటే అక్కడ ఏమి జరుగుతోందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి..గత ప్రభుత్వ హయాంలో జరిగిన ముంబై నటి కాదంబరి జైత్వాని కేసు సమాజంలో అత్యంత జూగుస్సాకరమైనది గా చెప్పుకోవాలి.

మహిళా లోకానికే మచ్చ తెచ్చేలా వ్యవహరించారని ఐపీఎస్ లు సైతం ఆ మరక అంటించు కుని అభాసుపాలు అయింది ఇదే ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ కావడం అవమానకరం.

అయితే ఆ దురదృష్టకర సంఘటన మరచిపోయే లోపే అక్కడ వివాదాస్పద వ్యాఖ్యలు వివాదాలకు నిలయంగా ఎస్ ఐ పాపారావు పేరు వినిపిస్తోంది.సాధారణంగా ఒక ఎస్ ఐ స్థాయి అధికారి ఒక స్టేషన్ పరిధిలో ఎలాంటి అవినీతి ఆరోపణలు లేకుండా ఉంటే గరిష్టంగా మూడు సంవత్సరాలు. కానీ ఈ ఎస్ ఐ పాపారావు కు ఎవరి అండదండా ఉందో తెలియదు కానీ ప్రభుత్వం మారిన పోస్ట్ మరలేదు.దీనితో పాటు ఆయనపై ఆరోపణలు తగ్గలేదు.ఇక్కడ ఈ ఎస్ ఐ గురించి ఒక అచ్చర్యకర సంఘటన చెప్పాలి.

బెజవాడ నగరాన్ని అతలాకుతాళం చేసిన బుడమేరు వరదల్లో ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని అల్లాడి పోతుంటే ఆయన కు ఒక యూట్యూబ్ విలేకరి ఫోన్ పోయిందని వస్తే ఏకంగా లొకేషన్ ఇచ్చి పంపిన ఘనత దక్కించుకుని ఇదేమిటని అడిగితే అయ్యో అలా జరిగిందా అని అమాయక సమాధానం చెప్పడం జరిగింది.

ఇప్పుడు ఏకంగా బాధితులు రోడ్డెక్కి ఆరోపణలు చేసే స్థాయికి వచ్చారు. ప్రజాస్వామ్య ములో ప్రజలకు మేలు చేయక పోయిన పర్వాలేదు కానీ ప్రజలకు ఇబ్బంది కలిగించే పనులు చేసినప్పుడే ఆ వ్యవస్థ యొక్క పరువు దిగజారి పోతుందనేది జగమెరిగిన సత్యం.


# ప్రతి ఇంటిలో ఏఐ ప్రొఫెషనల్ ఉండాలి

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్రంలో ప్రతి కుటుంబంలో ఒక ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ప్రొఫెషనల్ ఉండాలనేదే ప్రభుత్వ ఆశయమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రతి కుంటుంబం లోనూ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌ను విరివిగా ఉపయోగించుకునేలా ఏఐని రాష్ట్రంలో పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. సోమవారం సచివాలయంలో ఆర్టీజీఎస్‌పై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఒకప్పుడు ఐటీని మనం సొంతం చేసుకున్నామని, ఇప్పుడు ఏఐని పెద్దఎత్తున ఉపయోగించుకుంటే అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చన్నారు. ప్రభుత్వంలో టెక్నాలజీని ఉపయోగించుకోవడం వల్ల పనితీరు మెరుగవుతుందని, ప్రజలకు మెరుగైన సేవలు అందించ గలుగుతామని, సత్ఫలితాలు సాధిస్తామని తెలిపారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు ప్రజలకు ఏ విధంగా చేరుతున్నాయి, ఎక్కడైనా లోపాలున్నాయా... ఉంటే ఎందుకున్నాయి, దానికి పరిష్కార మార్గాలేమిటి అనేవి రియల్ టైమ్ లో విశ్లేషించాలన్నారు. 15 శాతం వృద్ధి సాధనే లక్ష్యం15 నుంచి 20 శాతం మధ్య వృద్ధి సాధనే లక్ష్యంగా ప్రభుత్వ శాఖలన్నీ పని చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. అన్ని శాఖలు టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగించుకుని పనితీరు మెరుగుపరచుకోవడం ద్వారా ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. గూగుల్ సంస్థతో ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుందని, ప్రభుత్వ శాఖలు ఆర్టీజీఎస్‌తో తమ డేటాను అనుసంధానం చేస్తే దాన్ని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా విశ్లేషించి ఆయా ప్రభుత్వ శాఖల్లో అమలు చేయదగ్గ విషయాలను గూగుల్ సంస్థ సూచిస్తుందని తెలిపారు. త్వరలో వాట్సాప్ గవర్నెన్స్‌వాట్సాప్ గవర్నెన్స్ సేవలు త్వరలోనే ప్రారంభించనున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. జనన మరణ ధృవీకరణ పత్రాలు కూడా వాట్సాప్ ద్వారా పౌరులు పొందే సదుపాయం కల్పించాలన్నారు. అయితే ఈ సర్టిఫికెట్ల జారీ ద్వారా ఎలాంటి అపోహలకు విమర్శలకు తావివ్వకుండా పగడ్బంధీగా చేయాలన్నారు. వేగంగా డేటా అనుసంధానం :ప్రభుత్వంలోని అన్ని శాఖల డాటాను అనుసంధానం చేసే ప్రక్రియ వేగంగా నిర్వహిస్తున్నట్లు ఆర్టీజీఎస్ ముఖ్య కార్యనిర్వహణాధికారి కె. దినేష్ కుమార్ తెలిపారు. సేకరించిన డేటా ఆధారంగా ప్రతి గ్రామానికి ఒక ప్రత్యేక ప్రొఫైల్ రూపొందిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వంలోని 40 శాఖలకు సంబంధించి వివిధ శాఖాధిపతులు, విభాగాధిపతుల వద్ద ఉన్న డేటాను సేకరించి అనుసందిస్థామన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ డేటాలో లేకుండా ఉన్న పౌరుల డేటాకు కూడా కొత్తగా సేకరించామని తెలిపారు. ఆధార్ నమోదు చేసుకోని పౌరులను గుర్తించి వారిని వివరాలు కూడా సేకరించామన్నారు. 2024 సెప్టెంబరులో రాష్ట్రంలో మొత్తం 1,67,53,812 మంది హౌస్ హోల్డ్స్ ఉంటే ఆ సంఖ్య జనవరి 2025 నాటికి 1,69,63,228కి పెరిగిందని వివరించారు. అలాగే రాష్ట్ర జనాభా సెప్టెంబరు 2024కు 4,90,83,312 మంది ఉంటే, జనవరి 2025కి 5,12,45,147కు చేరిందన్నారు. 24 లక్షల మంది రాష్ట్రంలోనే ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వలస వెళ్లారని అలాంటి వారి డేటాను కూడా సేకరించి వారికి స్థానికంగా అనుసంధానం చేస్తున్నామని వివరించారు. రాష్ట్రంలో మొత్తం 1.69 కోట్ల కుటుంబాలకు గాను, 1.39 కోట్ల కుటుంబాలను జియో ట్యాగింగ్ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వానికి చెందిన సామాజిక ఆస్తుల జియో ట్యాగింగ్ ప్రక్రియ కూడా వేగంగా జరుగుతోందన్నారు. 12,996 పంచాయతీల్లో 12,723 పంచాయతీల నుంచి అక్కడి సామాజిక ఆస్తుల వివరాలు వచ్చాయని, వాటికి జియో ట్యాగింగ్ చేపట్టామన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, ముఖ్యమంత్రి కార్యదర్శులు రాజమౌళి, పీఎస్ ప్రద్యుమ్న, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా, వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# హుదూద్ బాధితులను ఆదుకోవాలి

ప్రజాభూమి పలాస:



హుదూద్ తుఫాన్ కారణంగా బాధితులను ఆదుకునేందుకు 2014లో ప్రభుత్వం స్థలాన్ని కేటాయించింది కాశీబుగ్గలోని సూది కొండలో ఇల్లు నిర్మాణం జరిగింది ఇవి పూర్తయి పదేళ్లు గడిచాయి గత ప్రభుత్వం దీనిపై దృష్టి సారించక ఇల్లన్నీ శిథిలాస్థితికి చేరుకోవడంతో పాటు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది ప్రస్తుతం కూటమి ప్రభుత్వం స్పందించి ఇల్లు మంజూరు చేయాలని హుదూద్ బాధితులు కోరుతున్నారు

# అప్పులు చేసి తిరిగి చెల్లించే శక్తి రాష్ట్రానికి లేదు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

అప్పులు చేసి తిరిగి చెల్లించే శక్తి మన రాష్ట్రానికి లేదని.. అందుకే గత ప్రభుత్వం ప్రభుత్వ కార్యాలయాలను సైతం తాకట్టు పెట్టిన దుస్థితి వచ్చిందని సీఎం చంద్రబాబు అన్నారు. 2022 - 23 ఆర్థిక ఏడాదికి నీతి ఆయోగ్ ఇచ్చిన నివేదికపై సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 'స్టేట్ ఫిస్కల్ హెల్త్ ఇండెక్స్ - 2025' నివేదికపైనా ప్రజెంటేషన్ ఇచ్చారు. నీతి ఆయోగ్ నివేదికను స్వాగతిస్తున్నట్లు చెప్పారు. గత ఐదేళ్లలో వచ్చిన డబ్బును ఏం చేశారో తెలియడం లేదని.. తెచ్చిన అప్పులను ఇష్టం వచ్చినట్లు ఖర్చు పెడితే ఆదాయం పెరగదని అన్నారు. గతంలో చేసిన అప్పులకు వడ్డీలు కట్టడం కూడా ప్రస్తుతం కష్టతరంగా మారిందని తెలిపారు.అభివృద్ధి పనులపై ఎక్కువగా నిధులు ఖర్చు చేయాలని.. అభివృద్ధి పనుల వల్లే సంపద పెరుగుతుందని సీఎం చంద్రబాబు తెలిపారు. 'రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోతే ప్రజలపై పన్నుల భారం పడుతుంది. అభివృద్ధి పనులకు నిధులు కేటాయించలేని పరిస్థితి ఎదురవుతుంది. ఆరోగ్యంపై మనం ఎప్పుడూ దృష్టి పెడతాం. ఆరోగ్యం బాగుంటేనే ఏదైనా చేయగలం. అనారోగ్యంతో ఉంటే ఇంట్లో అందరికీ ఇబ్బందులు వస్తాయి. ఆర్థిక పరిస్థితి బాగా లేకుంటే అభివృద్ధి పనులు సరిగా చేయలేం. ఇదే కొనసాగితే చివరికి ప్రజలే బాధపడతారు. రాష్ట్ర, దేశ భవిష్యత్ కోసం అందరూ ఆలోచించాలి.' అని సీఎం పేర్కొన్నారు.'2022 - 23 ఆర్థిక ఏడాదిలో రూ.67 వేల కోట్ల అప్పులు తెచ్చినా వీటిని కనీస స్థాయిలో కూడా అభివృద్ధి ప్రాజెక్టులకు వినియోగించలేదు. వచ్చిన డబ్బులతో వైసీపీ ప్రభుత్వం దుబారా ఖర్చులు చేసింది. వైసీపీ హయాంలో ఎక్కువ వడ్డీకి అప్పులు తేవడం, మూలధన వ్యయం లేకపోవడం, పన్నులు పెంచడం వంటి వివిధ అంశాల వల్ల రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయింది. తలసరి ఆదాయంలో కూడా పొరుగు రాష్ట్రాలతో పోల్చుకోలేని పరిస్థితి ఏర్పడింది. ప్రజల కొనుగోలు స్థితి కూడా తగ్గింది. అందుకే రాష్ట్రానికి వృద్ధి రేటు అనేది చాలా ముఖ్యమని మా ప్రభుత్వం పదే పదే ప్రస్తావిస్తోంది.' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# నేనున్నానంటూ.. ఆపదలో ఉన్నవారికి భరోసా కల్పిస్తున్న లంకా లితీష్

ప్రజాభూమి ప్రతినిధి, జి.కొండూరు



సమాజంలో కొందరు కొద్దో....గొప్పో ప్రజాసేవ చేస్తుంటారు.వారిలో కొందరే ప్రజల మన సులను గెలుస్తూ ఉంటా రు.ఆ కొందరిలో ఒక్కరో ఇద్దరో మాత్రమే బాధ్య తగా ప్రజలు వాళ్ల జీవితాలను గెలుచుకునేలా తోడుగా, నీడగా, అండగా నిలుస్తారు.అలా నిలిచిన నాయకుడు...తెలుగుదేశం పార్టీ యువ నాయకులు,మైలవరం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ గా చెప్పుకోవచ్చు. లంక లితీష్ మొదటి నుంచి ఆపదలో ఉన్న బాధితులకు తన వంతు ఆర్థిక చేయూత అందిస్తూ వాళ్లకి నేనున్నానంటూ! భరోసా కల్పిస్తుండటం విశేషం! మొదటి నుంచి పార్టీ కార్యక్రమాలను తూచ-తప్పకుండా అమలుపరుస్తూ.... పార్టీలో తనకంటూ గుర్తింపు స్థానం తెచ్చుకున్న వ్యక్తి లంకా లితీష్! మైలవరం పట్టణంలో దేవుని చెరువులోని వేముల గంగారాజు ఆకస్మికంగా సోమవారం చనిపోవడంతో.. విషయం తెలుసుకున్న తెలుగుదేశం యువత అధ్యక్షులు లంక లితీష్ మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ స్ఫూర్తితో....చనిపోయిన గంగరాజు కుటుంబాన్ని పరామర్శించి,తెలుగుదేశం పార్టీ మీ కుటుం బానికి అన్నివేళలా సహాయ,సహకారంగా ఉంటుందని భరోసా ఇచ్చి,లంక లితీష్ తన సొంత నిధుల నుండి వేముల గంగరాజు కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం ను అందజేశారు.ఈ కార్యక్రమంలోతెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, తెలుగుయువత, తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మునిగిపోయే పడవ లాంటిది

ప్రజాభూమి ప్రతినిధి, బి.నాగేశ్వరరావు జి.కొండూరు

ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గ శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో.... సోమవారం మైలవరం నియోజవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ... త్వరలో మన రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కనుమరుగైపోతుందని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మునిగిపోయే పడవ లాంటిదని తెలిపారు.ఒకసారి అధికారం ఇవ్వండి అని నమ్మ పలికి.... అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి అమరావతి రాజధానిని అవహేళన చేసి - మూడు రాజధానులు అంటూ-రాజధాని లేకుండా చేశారన్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో అన్ని రహదారులు,గుంతల మయంగా మారాయని,ఆ రహదారులలో ప్రయాణం చేయాలన్న ప్రజలు నడవాలన్నా,అనేక ఇబ్బందులు పడ్డారన్నారు.కానీ నేడు చంద్రబాబు ముఖ్యమంత్రిగా... ఐదు నెలల కాలంలోనే... రాష్ట్రంలో అన్ని చోట్ల రహదారుల నూతనంగా వేసి 80 శాతం రహదారుల పనులను పూర్తి చేయడం జరిగిందని ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ తెలిపారు.అలాగే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది నెలలలోనే... మైలవరం నియోజకవర్గంలో 28 కోట్ల రూపాయలు వ్యయంతో ప్రధాన రహదారులు నిర్మించడం,అవసరమైన చోట్ల బ్రిడ్జిలు నిర్మించడం జరిగిందన్నారు. మిగిలిన 20 శాతం అభివృద్ధి పనులను త్వరలోనే పూర్తి చేస్తామన్నారు.గతంలో జగన్మోహన్ రెడ్డి నూతనంగా పరిశ్రమలను తీసుకురావడానికి, పారిశ్రామికవేత్తలను కలిసే విధానములో అవగాహన లేకపోవడం వలన..... గతంలో దావుస్ పర్యటనను జగన్మోహన్ రెడ్డి అవహేళన చేశారన్నారు.

కానీ మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాలుగు రోజులు దావుస్ పర్యటనలో... ఎంతోమంది పారిశ్రామికవేత్తలను కలవడమే కాకుండా, మన రాష్ట్రంలో నూతనంగా పరిశ్రమలు రావడానికి చంద్రబాబు ఎంతో కృషి చేశారన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందన్నారు. అలాగే గత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అసమర్థత వలన.. రాష్ట్రం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉయ్యూరు వెంకట నరసింహారావు,జంపాల సీతారామయ్య,లంక రామకృష్ణ,పజ్జూరు రవి,తదితరులు పాల్గొన్నారు.

# ఎవరి మెప్పు కోసం ఈ యంత్రాంగం

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి,ఉభయ గోదావరి జిల్లాలు

కాకినాడ జిల్లాలో రహదారుల నిర్మాణం నత్త నడకగా సాగుతున్న ఆరోపణలు వస్తున్నాయి. కేవలం బిల్లులు పొందడానికా లేదా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎమ్మెల్యేలు నిలబెట్టుకుంటున్నారు అని చెప్పుకోవడానికా అన్నట్లు ఉన్నాయి ఈ రహదారుల నిర్మాణాలు. గత వైసిపి ప్రభుత్వం హయాంలో జిల్లా వ్యాప్తంగా ఒకే కాంట్రాక్టర్కు ఆర్ అండ్ బి రహదారులను అప్పటి ప్రభుత్వం అప్పజెప్పడం వల్ల ఆ కాంట్రాక్టర్ దయవల్ల అన్ని రోడ్లు ఎక్కడ వేసిన గొంగళి అక్కడ అన్న చందాన దర్శనమిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక ముందుగా రహదారులపై దృష్టి సారించింది. అయితే కాంట్రాక్టర్లు తాము చేసిన పనులకు ఎప్పటికప్పుడు ఆ ప్రభుత్వం బిల్లులు చెల్లించి ఉంటే తాము ఆ పనులను పూర్తి చేసి ఉండేవారిమని కానీ ఆ ప్రభుత్వం దయవల్ల తాము తీవ్ర నష్టాలను చెవి చూసామని ఏవన్ కాంట్రాక్టర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నూతనంగా రాష్ట్రంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తాత్కాల్కమైన ప్యాచ్ వర్క్ లను ప్రోత్సహించడంతో ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. అయినా పూర్తిస్థాయిలో ఆర్ అండ్ బి రహదారులను నిర్మాణం చేయకపోతే ప్రస్తుతం వేసిన లేక వేస్తున్న ప్యాచ్ వర్క్ కైనా వ్యయం అర్థం కాకుండా పోతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎమ్మెల్యేలుగా పదవి బాధ్యతలు చేపట్టిన కొత్త పాత నాయకులు హడావిడిగా ఆర్ అండ్ బి రహదారులకు శంకుస్థాపనలు చేయడం వాటి పనులు తూతూ మంత్రంగా సాగడం విమర్శలకు తావిస్తున్నట్లయితే. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఈ ప్రజా నాయకులు మాట నిలబెట్టుకుంటున్నారనే విషయం ప్రజల్లో చేరేందుకే ఈ బాగోతం చేస్తున్నారని బహటం గానే విమర్శలు వస్తున్నాయి. పది పదిహేను కిలోమీటర్ల రహదారి పనులను కేవలం ఒక ప్రొఫైల్ ద్వారా నిర్వహించడంలో అర్థం ఏమిటని వాహన చోదకులు విమర్శిస్తున్నారు. ఇలాంటి విధానం సరికాదని కేవలం ప్రభుత్వము నుండి బిల్లును రాబట్టాలనే దృష్టితోనే ఈ వ్యవహారం కాంట్రాక్టర్లు నిర్వహిస్తున్నట్లు తెలుపకనే తీలిపినట్లుగా ఉంది.

కాకినాడ పోర్ట్ నుండి రాజానగరం 16 వ జాతీయ రహదారుదు కలిపేందుకు వేస్తున్న ఏ డి బి రోడ్డు, అదే విధంగా కాత్రావులపల్లి పెద్దాపురం ఆర్ అండ్ బి రహదారి, సామర్లకోట నుంచి బిక్కవోలు అనపర్తి మీదుగా రాజమహేంద్రవరం ఆర్ఆర్బీ రహదారి నిర్మాణం, సామర్లకోట కాకినాడ ఆర్ అండ్ బి రహదారి, ఏలేశ్వరం నుంచి పెద్దిపాలెం వెళ్లే రహదారి, రమణయ్యపేట నుంచి జే. అన్నవరం ఆర్ అండ్ బి రహదారి నిర్మాణాలు తాబేలు నడకగా సాగుతున్నట్లు వాహన చోదకులు పరిశీలకులు ఆరోపిస్తున్నారు. పాత కాంట్రాక్టర్లకే ఈ రహదారుల నిర్మాణం తిరిగి ఇవ్వడం లేక ప్రోత్సహించడం ద్వారా ప్రస్తుత ప్రజాప్రతినిధులు ప్రజల వద్ద మార్కులు కొట్టే ప్రయత్నం చేస్తున్నారని ప్రభుత్వంపై ఆరోపణలు వినబడుతున్నాయి. అంతేకాక ఈ రహదారుల నిర్మాణం పర్యవేక్షణ లోపంతో నడుస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్ అండ్ బి రహదారుల నిర్మాణం ఆధునిక టెక్నాలజీతో పాటు నాణ్యతతో కూడిన నిర్మాణం చేస్తే పదికాలాలపాటు నిలుస్తుందని ప్రస్తుతం వేస్తున్న ఆర్ అండ్ బి రోడ్లను పరిశీలిస్తే ప్రతి రోడ్డు నిర్మాణానికి ఉపయోగించే రా మెటీరియల్ నాణ్యతకు భిన్నంగానే ఉందని ఆరోపణలు వస్తున్నాయి. క్వాలిటీ కంట్రోల్ శాఖ అధికారులు ఆర్ అండ్ బి శాఖ అధికారులు ప్రతి రహదారి నిర్మాణంలో తగు జాగ్రత్త చర్యలు తీసుకుంటే గాని జిల్లాలో ఉన్న రహదారుల పరిస్థితి బాగుపడే యోగ్యం పరిశీలకులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని ఆర్ అండ్ బి రహదారుల నిర్మాణంలో ప్రభుత్వ అధికారులు లోపం కొట్టొచ్చినట్లు కనబడుతుంది. ఇదే పరిస్థితి కొనసాగుతుంటే జిల్లాలో వేస్తున్న ఆర్ అండ్ బి రహదారులు ఎంతోకాలం మన్ననలో ఉండవని వీటిపై పరివేక్షణ బాధ్యతలను అధికారులతో చేయించాలని ప్రభుత్వానికి ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. జిల్లా స్థాయిలో జరుగుతున్న అన్ని రహదారులపై ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశాలు నిర్వహించి రోడ్డు భద్రత వారోత్సవాల మాదిరిగానే రోడ్ల నిర్మాణ నాణ్యతలపై భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చేయాలని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.

3 మంగళవారం , జనవరి 28, 2025 Tuesday, January 28, 2025

ప్రజాభూమి

ఎన్టీఆర్ ,కృష్ణా జిల్లా

## ఆధార్ అవగాహన సదస్సు

ప్రజాభూమి గండేపల్లి.



గండేపల్లి మండలం లోని అంగన్వాడీ కేంద్రాల పరిధిలో గల "0 నుండి 6" సంవత్సరాల లోపు ఆధార్ లేని పిల్లల వివరాల నిమిత్తం ఈరోజు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ లకు మరియు అంగన్వాడీ టీచర్ లకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాతి బుజ్జి గారు సమావేశం నిర్వహించడం జరిగినది.ఈ సమావేశం లో ఆధార్ కార్డు లేని పిల్లల కు ప్రత్యేక ఆధార్ క్యాంప్ ల ద్వారా కొత్తగా ఎన్ రోల్ చేయించవలసినది గానూ మరియు ఇప్పటికే ఆధార్ కార్డు ఉన్నవారికి ఆధార్ నెంబరు ను ఆన్లైన్ నందు ఎంటర్ చేయవలసినది గానూ, జనన ధ్రువపత్రం లేని వారికి వెంటనే చేయించుకోవలసినది గా తెలియజేయమని సూచనలు ఇవ్వడం జరిగినది. ఈ సమావేశం లో ఐసీడీఎస్ సూపర్ వైజర్ పాల్గొన్నారు

## మాధపూరం గ్రామంలో షార్ట్ ఫిలిం ప్రారంభోత్సవం

### మాధపూరం గ్రామంలో షార్ట్ ఫిలిం ప్రారంభోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం మండలం మాధపురం గ్రామంలో గాది శ్రీ సాయి శివ దుర్గ అనే యువకుడు షార్ట్ ఫిలిం ప్రారంభోత్సవాన్ని ఘనంగా ప్రారంభించారు.ఈ షార్ట్ ఫిలిం సారాంశం ఒక గ్రామంలో చదువుకున్న యువకుడు అనాధ పిల్లల కోసం సేవయార్థం అనే కాన్సెప్ట్ తో ఈ షార్ట్ ఫిలిం తీస్తున్నారని ఆయన తెలియజేశారు.అంతేకాకుండా ఈ షార్ట్ ఫిలిం కు కథ డైరెక్షన్ హీరో పాత్రను సదరు గాది సాయి శివ దుర్గ పోషించడం విశేషం.అంతేకాకుండా ఈ షార్ట్ ఫిలిం కు ప్రొడ్యూసర్ ఎర్రవరం గ్రామానికి చెందిన కల్లా శివ, అలాగే డిఓపి కొల్లి యానొష్ కుమార్ అనే మిత్రుడు సాయంతో ఈ షార్ట్ ఫిలిం చేస్తున్నానని సాయిశివదుర్గ తెలియజేశారు.ఈ షార్ట్ ఫిలిం ప్రారంభోత్సవ పూజ కార్యక్రమానికి మైత్రి సినిమా డైరెక్టర్ సూర్య రాజు చేతులు మీదుగా క్లాఫ్ కొట్టడం జరిగింది.అలాగే ఈ కార్యక్రమానికి జనసేన వీర మహిళ బొలిశెట్టి వెంకటలక్ష్మి, నవ్వుల రాజు రాంబాబు, ఆర్టిస్ట్ ఈశ్వర రావు, స్పైసీ మీడియా శ్రీను ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## విజయ జనార్ధన ఆచార్యకి కాకినాడ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవా ప్రశంసా పత్రం

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణానికి చెందిన అర్చకులు విజయ జనార్ధన చార్యులకి 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ప్రకటించే పుష్కరాల్లో కాకినాడ జిల్లాలో శ్రీవేణుగోపాలస్వామి దేవస్థానం అర్చకులు విజయ జనార్ధన చార్యులుకి శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ అభివృద్ధి మరియు ఇతర దేవాలయాల అభివృద్ధికి చేసిన కృషికి గుర్తింపుగా గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి చేతుల మీదుగా ఉత్తమ సేవా ప్రశంసా పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా విజయ జనార్ధన చార్యులు మాట్లాడుతూ ఈ పురస్కారం అందటానికి కారకులైన భక్తులకు ఆలయ కార్యనిర్వహణాధికారి నున్న శ్రీరాములకు తన వెన్నుండి నడిపించిన కుటుంబ సభ్యులకు శ్రేయోభిలాషులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## గ్రీవెన్స్ సెల్ ప్రజా ఫిర్యాదు పరిష్కార వేదిక

ప్రజాభూమి గండేపల్లి.



మండల ప్రజా పరిషత్ కార్యాలయము గండేపల్లి నందు నిర్వహించుట జరిగినది. ప్రజా ఫిర్యాదు పరిష్కార వేదిక (ఎన్ జి ఆర్ ఎస్ ) కార్యక్రమమునకు ఎన్. బుజ్జి , మండల పరిషత్ అభివృద్ధి అధికారి, గండేపల్లి , మరియు ఆర్. శ్రీనివాసు తహశిల్దార్, మరియు శ్రీ కె.చంద్ర శేఖర,(ఇవో.పిఆర్.%డ%ఆర్.డి.), హున్య నాయక్, మండల విద్యాశాఖాధికారి , బి.రాంబాబు, అసిస్టెంట్ ఎగ్జ్యుక్యూటివ్ ఇంజనీరు, హౌసింగ్ డిపార్ట్ మెంట్, ఎ. సద్గురుమూర్తి వ్యవసాయాధికారి, అగ్రికల్చరల్ డిపార్ట్మెంట్. పి.సన్యాసి రావు, ఏపీఎం ( వెలుగు) ఐసిడిఎస్ సూపర్వైజర్స్ హెల్త్ అసిస్టెంట్, తదితర అధికారులు హాజరు అయినారు. గ్రీవెన్స్ సెల్ ప్రజా ఫిర్యాదు పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్ ) ద్వారా సర్వేకు సంబందించి 01 అర్జీ వచ్చినది. ఎమ్.పి.డి.వో. తెలిపారు.

## ఎలక్ట్రికల్ టౌన్ సెక్షన్ నుండి వాసు కు ఉత్తమ సేవా పురస్కారం....!

ప్రజాభూమి, రామచంద్రపురం.



76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ నుండి రామచంద్రపురం టౌన్ సెక్షన్ కు చెందిన పిల్లా వాసు కు ఉత్తమ ప్రతిభ పురస్కారం దక్కింది.దీంతో ఆయనకు ఏపీ ఈపీడీసీఎల్ సూపర్డెంట్ ఇంజనీర్ ఎస్ రాజబాబు చేతుల మీదుగా అందజేశారు. ఈసందర్భంగా పురస్కార గ్రహీత వాసుకి డిఇ కె.రత్నాలు రావు . ఏడిఇ కె. మురళీమోహన్ .ఎఇ వెంకటరమణ . విద్యుత్ ఉద్యోగులు తదితరులు ఈసంధర్భంగా పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.

## రమణయ్యపేటలో బిజెపి జెండా దిమ్మ ఆవిష్కరణ చేసిన మండల రూరల్ అధ్యక్షులు నీలి సురేష్

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం రూరల్ మండలం రమణయ్యపేట గ్రామంలో సోమవారం భారతీయ జనతా పార్టీ మండల రూరల్ అధ్యక్షుడు నీలి సురేష్ ఆధ్వర్యంలో జెండా దిమ్మ నిర్మాణం చేయడం జరిగింది. యువ మోర్చా అధ్యక్షుడు గరికి నాగు నిర్మాణం చేయగా ఈ యొక్క కార్యక్రమంలో రూరల్ మండల పూర్వ అధ్యక్షుడు కూరాకుల రాజా మాట్లాడుతూ ఈ గ్రామ జండాదిమ్మతో కలిపి రూరల్ మండలం మొత్తం జెండా దిమ్మల నిర్మాణం చేయడం జరిగింది. అని కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ నాకు అప్పజెప్పిన బాధ్యత పూర్తి చేశానని నేడు భారత దేశానికి చేస్తున్న సేవకుగాను రాజా మాట్లాడుతూ పార్టీకి నేను రుణపడి ఉంటాను అని రాజా తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ నాయకులు ఇరు. మునీశ్వరరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఎపి రాజకీయ యవనికపై చెరగని ముద్ర "యువగళం"!

**చారిత్రాత్మక యువగళం పాదయాత్ర మొదలై నేటికి రెండేళ్లు, రాష్ట్ర రాజకీయ చిత్రపటాన్ని మార్చేసిన యువనేత లోకేష్.. అన్న వర్మ**

**తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు నాయకుడు నారా లోకేష్ .. అన్న మాజీ ఎమ్మెల్యే వర్మ**

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం





కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ ఆధ్వర్యంలో పిఠాపురం నియోజకవర్గ నాయకులు తో కలిపి తెలుగుదేశం పార్టీ ఆఫీసు నుండి పాడు సెంటర్ నుండి మాదిగ జంక్షన్ వరకు పాదయాత్ర చేశారు మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ మాట్లాడుతూ%జూ% అయిదేళ్ల అరాచక పాలనపై సమరశంఖం పూరించిన రాష్ట్ర రాజకీయాలను మలుపు తిప్పిన చారిత్రాత్మక యువగళం పాదయాత్ర ప్రారంభమై నేటికి రెండేళ్లు పూర్తయింది. రాష్ట్రంలో 5కోట్లమంది ఆశలు, ఆశయాలను ప్రతిబింబిస్తూ కుప్పం శ్రీ వరదరాజస్వామి పాదాల చెంత నుంచి 2023 జనవరి 27వతేదీన పాదయాత్రగా ప్రజల్లోకి వెళ్లిన యువనేత నారా లోకేష్ యువగళంతో రాష్ట్ర రాజకీయ చిత్రపటాన్నే మార్చేశారు. రాష్ట్రంలోని 11 ఉమ్మడి జిల్లాల్లో97 అసెంబ్లీ నియోజకవర్గాలు,232 మండలాలు/ మున్సిపాలిటీలు, 2,097 గ్రామాల మీదుగా 226 రోజులపాటు 3132 కి.మీ.ల మేర యువగళం పాదయాత్ర సాగింది. గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకలించి, ప్రజాప్రభుత్వాన్ని స్థాపించడంలో యువగళం కీలకపాత్ర పోషించింది. ప్రతికూల వాతావరణంలోనూ అడుగు ముందుకే!యువగళం యాత్ర జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర మాదిరి శని, ఆదివారాల్లో వీక్లీ ఆఫ్ లతో ఆషామాషీగా సాగలేదు. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు, తారకరత్న మరణం వంటి అనివార్యమైన పరిస్థితుల్లో మినహా ఎటువంటి విరామలేకుండా యువగళం పాదయాత్ర సాగింది. రాయలసీమలో మండుటెండల్లో సైతం మంత్రి లోకేష్ పాదయాత్రను ఆపలేదు. యువగళం పాదయాత్రలో యువనేత లోకేష్ 70 బహిరంగసభలు, 155ముఖాముఖి సమావేశాలు, 12 ప్రత్యేక కార్యక్రమాలు, 8రచ్చబండ కార్యక్రమాల్లో పాల్గొని ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. 226 రోజుల సుదీర్ఘ పాదయాత్రలో కోటిన్నర మందికి ప్రజలను యువనేతతో కనెక్ట్ అయ్యారు.

**అరాచక పాలకుల్లో వణుకు పుట్టించిన యువగళం :**

యువనేత లోకేష్ యువగళం పాదయాత్ర ప్రారంభించడంతో అప్పటి ప్రభుత్వ పెద్దల్లో వణుకు మొదలైంది. కుప్పంలో యువగళం పాదయాత్ర తంబళ్లనియోజకవర్గం చేరేసరికి ప్రతి 20 కిలోమీటర్లకు ఒకటి చొప్పున మొత్తం 25కేసులు బనాయించారు. ఇందులో యువనేత లోకేష్ పై 3కేసులు నమోదు చేశారు.

**ఉభయగోదావరి, ఉత్తరాంధ్ర జిల్లాల్లో జేజేలు :**

చైతన్యానికి మారుపేరైన ఉభయగోదావరి జిల్లాల్లో 17 నియోజకవర్గాల పరిధిలో 23రోజులపాటు సాగిన యువగళం పాదయాత్ర జనజాతరను తలపించింది. పల్లెలు, పట్టణాలని తేడా లేకుండా అన్నివర్గాల ప్రజలు యువనేతకు ఆత్మీయస్వాగతం పలికారు. రాజోలు, పి.గన్నవరం, అమలాపురం, ముమ్మిడివరం, కాకినాడ రూరల్, కాకినాడ సిటీ, పెద్దాపురం, పిఠాపురం, తుని నియోజకవర్గాల మీదుగా యువగళం ముందుకు సాగింది. లక్షలాది ప్రజలు, అభిమానులు, మహిళలు, టిడిపి-జనసేన కార్యకర్తలు యువనేతకు నీరాజనాలు పట్టారు. పిఠాపురంలో యువగళం పాదయాత్ర 5 రోజులు ఘనంగా, విజయవంతంగా జరిగింది. జిల్లా మత్స్యకారుల, దళిత సమావేశం కూడా కొనపాపపేటలో జయప్రదంగా జరిగింది.

**అభిమానులు, పీడిత ప్రజలకు దగ్గరగా...**

యువనేతతో సెల్ఫీ దిగిన వారి ఫోటోలను స్కానింగ్ చేయించి, ఫేస్ రికగ్నషన్ టెక్నాలజీ ద్వారా వారి ఫోన్లకే చేరేవిధంగా ఏర్పాట్లు చేశారు. ఇందుకోసం ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు ఫోటోలను అప్ లోడ్ చేశారు. సెల్ఫీ విత్ లోకేష్ కార్యక్రమంతోపాటు దారిపొడవునా తనను కలిసేందుకు వచ్చిన ఏ ఒక్కరినీ నిరాశపర్చకుండా ఓపికగా ఫోటోలు దిగారు. 226రోజుల సుదీర్ఘ పాదయాత్రలో యువనేత లోకేష్ 3.5లక్షల మందికి పైగా అభిమానులతో ఫోటోలు దిగారు.

**హామీల అమలుదిశగా ప్రజాప్రభుత్వం అడుగులు :**

సుదీర్ఘ యువగళం పాదయాత్రలో యువత, మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీల ఆకాంక్షలకు అనుగుణంగా యువనేత నారా లోకేష్ అనేక హామీలను ఇచ్చారు. ఎన్.డి.ఎ కూటమి సూపర్ సిక్స్ పేరుతో మ్యానిఫెస్టో ప్రకటించింది. పాదయాత్రలో యువనేత నారా లోకేష్ ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ప్రజాప్రభుత్వం అడుగులు వేస్తోంది. కొత్తప్రభుత్వం వచ్చిన తొలిరోజునే మెగా డిఎస్సీ ఫైలుపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తొలి సంతకం చేశారు. యువతకు అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తానని యువనేత లోకేష్ ఇచ్చిన హామీ అమలుకు ప్రణాళికాబద్ధమైన కృషి జరుగుతోంది.

ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే రూ.6.33 లక్షల కోట్ల పెట్టుబడులు, 4లక్షలమందికి పైగా ఉద్యోగాలు కల్పించేందుకు ప్రముఖ కంపెనీలతో ఒప్పందాలు జరిగాయి. మంత్రి నారా లోకేష్ అవిశ్రాంత కృషితో ఆర్సెలర్స్ మిట్టల్ %డ% నిప్పాన్ స్టీల్స్, గూగుల్, టిసిఎస్, వీడియోకాన్ వంటి కంపెనీలు రాష్ట్రానికి క్యూకట్టాయి. యువగళం పాదయాత్రలో తాను ఇచ్చిన హామీల అమలుకు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసిన యువనేత లోకేష్... నారా లోకేష్ నేటితరం రాజకీయ నాయకులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

## ఘనంగా కృష్ణారావు జన్మదిన వేడుకలు

ప్రజా భూమి కోటనందూరు.



కాకినాడ జిల్లా, కోటనందూరులో ప్రముఖ వ్యాపారవేత్త, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు వెలగా వెంకటకృష్ణారావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగినవి. ఉదయం శ్రీ సర్వమంగళాంభ సమేత బోగలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు అనంతరం తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకున్నారు. ఉదయం నుండి కృష్ణారావు అభిమానులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు శాసనమండలి సభా పక్ష నేత యనమల రామకృష్ణుడు, ఎమ్మెల్యే యనమల దివ్య, మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు, యనమల రాజేష్, ఇనుగంటి సత్యనారాయణ, చింతమనీడి అబ్బాయి, సుర్ల లోవరాజు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ ఎంపీపీ దంతులూరి చిరంజీవి రాజు ఆధ్వర్యంలో కృష్ణరావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. ఇక్కడ సచివాలయ సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఎస్ఐ టి రామకృష్ణ, హై స్కూల్ సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు, ఆర్యవైశ్య ప్రముఖులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. తేటగుంట క్యాంపు కార్యాలయంలో యనమల రామ కృష్ణుడు, ఎమ్మెల్యే యనమల దివ్య కృష్ణారావు చేత కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లిం మైనార్టీ నాయకుడు షేక్ మీరాబాయి పెద్ద ఎత్తున గ్రామంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి తన అభిమానాన్ని చాటుకున్నారు. ప్రజాసేవకే అంకితమై పేదల కష్టసుఖాలలో పాలుపంచుకొని, నిత్యం నేనున్నాను అని భరోసా ఇస్తున్న నాయకుడు వెలగా కృష్ణారావు మరియు వారి కుటుంబం నిండు నూరేళ్లు ఆయుస్సు, ఆరోగ్యాలతో, ఐశ్వర్యంతో తులతూగాలని దీవించారు.

## మానవ హక్కుల కౌన్సిల్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ




ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లాపిఠాపురం పట్టణం మున్సిపల్ కార్యాలయంలో మానవ హక్కుల కౌన్సిల్ డిఫెండర్ ఈగల త్రిమూర్తులు,దువ్వాడ సాల్మన్ రాజు ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సర కేలండర్ ను మున్సిపల్ కమీషనర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈకార్యక్రమంలో సహృదయ మిత్రమండలి జనరల్ సెక్రటరీ సతీష్,తోటప్రసాద్,వార్డు కౌన్సిలర్స్ అల్లవరపు నగేష్,రాయుడు శ్రీను,లోండ సత్యనారాయణ పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు దావోస్ పర్యటనలో ఏపీకి కొత్త శకం..!

**20 లక్షల ఉద్యోగాలు ముఖ్యమంత్రి లక్ష్యం...**

**యువగలం ప్రారంభించి రెండు సంవత్సరాలు పూర్తి...**

**యువగలంపాదయాత్రలోఇచ్చినహామీలుఒక్కొక్కటిగా పూర్తి:పులివర్తి నాని..**

ప్రజా భూమి,చంద్రగిరి:



నియోజకవర్గ కేంద్రమైన చంద్రగిరిలోస్థానిక శాసనసభ్యులు పులివర్తి నానివిలేకరులకు సమావేశం ఏర్పాటు చేశారు.ఈసమావేశంలోఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఏపీ పారిశ్రామిక రంగం తిరిగి జీవం పోసుకుంది. దావోస్ పర్యటనలో భాగంగా ప్రపంచ దిగ్గజాలతో ముఖ్యమంత్రి భేటీ అయి రాష్ట్రానికి భారీ పెట్టుబడులు ఆకర్షించారు. ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్) రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రపంచ దిగ్గజాలతో చర్చలు జరిపారు. తెలుగువాడి కీర్తిని మరోసారి ప్రపంచానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చాటి చెప్పారు. అన్ని రాష్ట్రాల ప్రతినిధులు తమ రాష్ట్రాల అభివృద్ధికి కృషి చేస్తుండగా, చంద్రబాబు మాత్రం దేశం మొత్తానికి నాయకత్వం వహించారు. ప్రపంచంలోనే అత్యంత తలసరి ఆదాయం గల దేశాలలో భారత్‌ను అగ్రగామిగా నిలపాలని పిలుపునిచ్చి, ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో దావోస్‌లో కష్టపడి పనిచేశారు. వెళ్లిన ప్రతి చోట చంద్రబాబు మరియు లోకేష్‌కు పారిశ్రామికవేత్తలు ఘన స్వాగతం పలికారు. ఏపీలోని అపార వనరులు, మౌలిక సదుపాయాలు గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ వివరించారు. భేటీ అయిన ప్రతి పారిశ్రామికవేత్త తమ ఎగ్జిక్యూటివ్ మెంబర్లతో చర్చించి ఏపీలో పెట్టుబడులు పెడతామని హామీ ఇచ్చారు. మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్, టాటా చైర్మన్ చంద్రశేఖరన్ వంటి ప్రపంచ దిగ్గజాలు చంద్రబాబు విజన్ ను మెచ్చుకున్నారు. ఇప్పటికే రాష్ట్రానికి రూ.5 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులుతో సుమారు 50 కంపెనీలు రాష్ట్రానికి వచ్చాయి. ఇప్పటికే అనేక కంపెనీలు తమ కార్యకలాపాలు మొదలుపెట్టాయి. 2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చాక 'బ్రాండ్ ఏపీ'గా ఉన్న మన రాష్ట్రాన్ని 'బిల్డప్ ఏపీ'గా జగన్ రెడ్డి మారిస్తే తిరిగి సన్ రైజ్ ఏపీగా నేడు చంద్రబాబు మార్చారు. చంద్రబాబు కృషితో రాష్ట్రానికి వచ్చిన కంపెనీలు, స్టార్టప్ కంపెనీలను, లక్షల కోట్ల పెట్టుబడులను కమిషన్ల కోసం కక్కృత్తిపడి జే టాక్స్ పేరుతో చిత్రహింసలకు జగన్ రెడ్డి గురి చేశాడు. పారిశ్రామికవేత్తలను బెంబేలెత్తించి పారిశ్రామికాభివృద్ధిని గాలికి వదిలేశాడు. పెట్టుబడిదారులు రాష్ట్రాన్ని వదిలి పారిపోయేలా చేశాడు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఏపీ పారిశ్రామిక రంగానికి జీవం పోశారు. దావోస్ పర్యటనతో మన రాష్ట్రానికి భారీ పెట్టుబడులు వచ్చాయి. రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు.యువగలం పాత్రయాత్ర ప్రారంభించి రెండు సంవత్సరాలు పూర్తి అయ్యింది. పాదయాత్రలో భాగంగా 100 కిలోమీటర్లకు పూర్తికాగానే శిలాఫలకం ఏర్పాటు చేయడం జరిగిందని అందులో భాగంగా పాకాల మండలం, లేపకుంటలో త్వరలోనే 10 పడకల ఆసుపత్రి పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చడం జరుగుతుందని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. గెలుపులో నా వెన్నంటే ఉంటూ నన్ను ప్రోత్సహించిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే గొప్ప నాయకుల నేతృత్వంలో ఎమ్మెల్యేగా ప్రజలకు సేవ చేసే అదృష్టం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్. గౌస్ బాషా, మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రాయల్, నాయకులు వి. రమేష్ రెడ్డి, కుమార్ రాజా రెడ్డి,గిరిధర్ రెడ్డి, సక్కూరి ధనుంజయ రెడ్డి, మొక్కల చంద్రశేఖర్ రెడ్డి,డిష్ గోపి నాథ్, కాపు వీధి సునీల్,రాజులు గారి వినోద్ కుమార్ రెడ్డి,తులసి రెడ్డి,ఉగ్రాణంగురునాథ్ రెడ్డి, మునిరత్నం రాయల్, మంగాపురం భాస్కర్, మన్సూర్, రాజారాయల్, టైలర్ శంకర్, కేకే మూర్తి, హుస్సేన్, హరి, బుజ్జి, గ్యాస్ నాగరాజ,తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగువారికి గర్వకారణం....



ప్రజాభూమి,ఏలూరు:

నందమూరి బాలకృష్ణ కు పద్మభూషణ్ ఇవ్వడం తెలుగుజాతికి గర్వకారణం అని తేదేపా ఎస్.సి.సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ సోమవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.భారతీయ కళా ప్రపంచంలో తెలుగు ప్రజల ప్రతిభకు మరోసారి గుర్తింపుగా ఈ పురస్కారం నిలుస్తుందన్నారు.తెలుగు సినీ రంగంలో బాలకృష్ణ కృషి అపారమైనదని, వైద్య సంరక్షణ రంగాలలో విశేష కృషి చేశారని తెలిపారు.గత ఐదు దశాబ్దాలుగా తన అభినయంతో ప్రేక్షకుల మెప్పు పొందిన బాలకృష్ణ,రాజకీయాలతో పాటుగా,బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి చైర్మన్ గా ఉత్తమ సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు.ప్రజా సేవలో ఆయన చూపిన నిబద్ధతకు ఈ సత్కారం గొప్ప గుర్తింపు అన్నారు.

## పాతూరులో పశువైద్య శిబిరం.. మందుల పంపిణీ





ప్రజా భూమి, కామవరపుకోట

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా ఈ నెల 20 నుంచి 31వ తేదీ వరకు పశు వైద్య శిబిరాలు నిర్వహిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ప్రతి రోజు మండలంలో ఒక్కో పంచాయతీలో ఈ వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే సోమవారం కామవరపుకోట పంచాయతీ పాతూరు పాలకేంద్రం ఆవరణలో ఈ వైద్య శిబిరం నిర్వహించారు. మండల పశువైద్యాధికారి వట్టి ఆదిత్యకుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో పాతూరు పాలకేంద్రం సిబ్బందితో పాటు కోట వెటర్నరీ స్టాఫ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పశువుల పెంపకంలో అవగాహన.. అవి తిరిగి పొల్లడం తగ్గించుకునే విధానాలపై రైతులకు అవగాహన కల్పించడంతో పాటు మందుల పంపిణీ.. దూడల్లో ఏలిక పాముల నిర్మూలన, ఆవశ్యకతతో పాటు కోళ్లకు సంబంధించి వ్యాధుల నివారణలో మెళకువలు వివరించారు.

## ఘనంగా జాతీయ ఎలక్ట్రిషన్ డే వేడుక

ప్రజాభూమి,వి.ఆర్.పురం



మండల కేంద్రంలోని రేఖపల్లి వద్ద జాతీయ ఎలక్ట్రిషన్ డే వేడుకను మండల ప్రైవేట్ ఎలక్ట్రిషన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలక్ట్రిషన్ బల్బును కనుగొన్న థామస్ అల్వా ఎడిషన్, విద్యుత్ ను కనుగొన్న మైఖేల్ ఫారడే, అలాగే జిల్లా ఎలక్ట్రిషన్స్ దైవంగా కొలిచే మోదుకొండమ్మ అమ్మవారు చిత్ర పటాలను పూల మాలలు వేసి, కొబ్బరి కాయలు కొట్టి, విద్యుత్ సిబ్బందికి ప్రతీకైనా నీలం జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఇటీవల వడ్డిగూడెం కాలనీకి చెందిన బాబ్జి అనే ఎలక్ట్రిషన్ మృతి చెందగా,మృతి చెందిన ఆయనకు నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో పలువురు సీనియర్ ఎలక్ట్రీషన్లు మాట్లాడుతూ విద్యుత్తు మన జీవితాలలో చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఇది మన ఇళ్లను వెలుగులో ఉంచడానికి, ఎలక్ట్రానిక్ పరికరాలను నడపడానికి, అనేక ఇతర పనులకు ఉపయోగ పడుతుందని, అటువంటి విద్యుత్ వినియోగంలో ఏమైనా అంతరాయం కలిగినా, విద్యుత్ ఉపకరణాలు రిపేర్ కు వచ్చిన వాటిని మనం రిపేర్ చేస్తుంటామని అన్నారు. నేటి ఈ సమాజంలో ఎలక్ట్రిషన్ ఎంతో అవసరం అని, మన ఏరియాలో గోదావరి వరదలు పోలవరం ప్రాజెక్టు వల్ల నూతన కట్టడాలు ఏవి కట్టకపోవడం వల్ల ఎలక్ట్రిషన్ ఉపాధి కోల్పోతున్నారని కొందరు ఎలక్ట్రిషన్ కు ఉపాధి లేక వ్యవసాయ కూలి పనులకు కూడా వెళుతున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయని, ఈ తరుణంలో ఎలక్ట్రిషన్ ని ప్రభుత్వం ఆదుకోవాలని, విద్యుత్ సిబ్బందికి పనిముట్లు ఇచ్చి ప్రభుత్వం ఉపాధి అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బొర్రా గంగరాజు, ముంజపు శివరావు, కడుపు దుర్గారావు, ముత్యాల శంకర్రావు, నాలారపు ప్రకాశ్రావు, దుర్గారావు, నరసింహారావు, రమేష్, గాంధీ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు వెంటనే సి సి రోడ్డును నిర్మించండి

ప్రజాభూమి, వి.ఆర్.పురం





మండలంలోని రేఖపల్లి పంచాయతీ గొల్లగూడెం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులనుండి 450000 వేల రూపాయలతో సీసీ రోడ్ శాంక్షన్ అయింది, కానీ ఈ రోడ్డు పోయడానికి కొంతమంది కావాలని అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ సి సి రోడ్డు వర్క్ స్టార్ట్ చేయాలని గొల్లగూడెం గ్రామ పెద్దలు మోడెం నరేష్, గ్రామస్తులు అధికారులను సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ముఖ్యంగా ఈ రోడ్డు చిన్న పిల్లలకు చాలా అవసరంగా ఉన్నది, ఎందుకంటే ఈ రోడ్లో అంగన్వాడి సెంటర్ ఉంది అయినా సరే కావాలని ఈ రోడ్డు ఆపుతున్నారనీ, దానికి ఒకటే కారణం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబాలే ఈ రోడ్లో దాదాపు ఉన్నది అయినా ఈ రోడ్డు పోస్తే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వాళ్లే నడుస్తారా అన్నది కూడా తెలియదేమో వాళ్ళకి, ఒకటే నా సూటి ప్రశ్న రాజకీయం చేయాలంటే నాతో చేయండి మీకు చేతనైతే అంతే తప్ప మా ఊరి అభివృద్ధి ఆపితే మాత్రం చూస్తూ ఊరుకోం అంటున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల యూత్ నాయకులు మోడెం నరేష్ అన్నారు.

## వనవాసీ కళ్యాణ్ వారి ఉచిత వైద్య విబిరం

ప్రజాభూమి, వి.ఆర్.పురం



మండల కేంద్రం రేఖపల్లిలోని తోట మైసమ్మ ఆలయ ప్రాంగణంలో సోమవారం ఆంధ్ర వనవాసీ కళ్యాణ్ ఆశ్రమ్ విశాఖపట్నం, గిరిజన సంస్థ డాక్టర్ శ్రీనివాసరావు ఆదుర్యంలో ఐ వి వి ప్రసాద్ పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్యాశిబిరానికి వచ్చిన రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ మొకాళ్ళ నొప్పులు, కీళ్ల నొప్పులుకు, వివిధ రకాల వ్యాదులకు, అవసరమైన వారికి అపరేషన్లు మందులు ఉచితంగా యివ్వనున్నామని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోనీ ఆరోగ్యంగా ఉండాలని కోరారు. సుమారు 150 మంది రోగులు ఈ వైద్య శిబిరంలో వైద్యం పొందారు.ఈ కార్యక్రమంలో బొర్రా దుర్గారావు, కామేశ్వరి, మాధవరావు, రవి, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## మండలకి పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి అయిన డి వి రాఘవులని పంపుదాం.

### కాంట్రాక్టు లెక్చలర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొర్ల మాణిక్యం

ప్రజా భూమి ప్రతినిధిఏలేశ్వరం



మండలిలో ప్రజా సమస్యలపై పోరాడేందుకు పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి డి వి రాఘవులు గెలిపించ వలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొర్ల మాణిక్యం అన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన విడుదల చేసిన పత్రిక ప్రకటనలో అధ్యాపక, ఉపాధ్యాయ ప్రజాసంఘాలు బలపరచిన డివి రాఘవులు కి కాంట్రాక్టు లెక్చరర్స్ మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. దశాబ్ద కాలంగా ఉపాధ్యాయుడిగా, యు టి ఎఫ్ ఉద్యమ నేతగా అనేక ఉద్యమాలు పోరాటాలు నడిపిన డి వి రాఘవులు కి ప్రజలు నిరుద్యోగులు, నిరుద్యోగులు సమస్యలపై మండలిలో సత్తా ఉందన్నారు. వివేకవంతులైన పట్టభద్రులు రాఘవులను గెలిపించవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.మండలకి పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి అయిన డి వి రాఘవులని పంపుదాం.

## క్కు సంకల్పంతో, మహా యజ్ఞంగా సాగిన యువగళం పాదయాత్ర

### రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు

ప్రజాభూమి,బుట్టాయగూడెం



ఉక్కు సంకల్పంతో మహా యజ్ఞంగా సాగిన తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్రకు రెండేళ్లు పూర్తయ్యాయని రాష్ట్ర ట్రైకార్ చైర్మన్, పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బొరగం శ్రీనివాసులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం సోమ వారం పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో వైసీపీ పాలనపై సమరశంఖం పూరించి, రాష్ట్ర రాజకీ యాలను మలుపు తిప్పిన నారా లోకేష్ యువగళం పాదయాత్ర రాష్ట్ర చరిత్రలో మరుపురాని ఘట్టం అన్నారు. రాష్ట్రంలో 5కోట్లమంది ఆశలు, ఆశయా లను ప్రతిబింబిస్తూ కుప్పం వరదరాజస్వామి పాదాల చెంత నుంచి 2023 జనవరి 27వతేదీన ప్రారంబ మైన పాదయాత్ర 97 అసెంబ్లీ నియోజక వర్గాలు, 232 మండలాలు/మున్సిపాలిటీలు, 2,028 గ్రామాల్లో 226 రోజుల పాటు 3,132 కిలోమీటర్ల మేర పాదయాత్ర సాగించారని చెప్పారు. డిసెంబర్ 20 న విజయనగరం జిల్లా బోగాపురం మండలం పోలిపల్లి పాదయాత్ర ముగిసిందని తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి తూర్పు గోదావరి వరకు యువగళం పాదయాత్రను అడ్డుకునేం దుకు ఆనాటి అధికారపార్టీ చేయని కుట్రలు లేవని చెప్పారు. యువగళాన్ని అడ్డుకోవడం వైసిపి ముష్కరమూకల వల్లకాలేదని, చైతన్యానికి మారుపేరైన విజయవాడ వంటి నగరంలో ప్రజలు స్వచ్ఛందంగా రోడ్లపైకి వచ్చి తెల్లవారుజాము 3.30వరకు ఎదురుచూడటం యువనేత లోకేష్ పై నెలకొన్న అభిమానంతోపాటు అప్పటి అరాచక ప్రభుత్వంపై నెలకొన్న వ్యతిరేకతకు అద్దం పట్టిందని వివరించారు. యువగళం పాదయాత్ర చిత్తూరు జిల్లా దాటకముందే రాష్ట్రంలో 108 అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో జరిగిన 3 ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుపార్టీ విజయదుందుభి మోగించడంతో అధికారపార్టీలో ప్రకంపనలు చెలరేగా యని అన్నారు. చైతన్యానికి మారుపేరైన ఉభయ గోదావరి జిల్లాల్లో 17 నియోజక వర్గాల పరిధిలో 23రోజులపాటు సాగిన యువగళం పాదయాత్ర జనజాతరను తలపించిందని, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 8నియోజకవర్గాలు, 11 రోజులు, 225.5 కి.మీలు, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో 9 నియోజక వర్గాలు, 12రోజులు 178.5 కి.మీ.లు కలిపి మొత్తం 404 కి.మీ.ల మేర యువగళం పాదయాత్ర కొనసాగిందని పేర్కొన్నారు. రాజోలు, పి.గన్నవరం, అమలాపురం, ముమ్మిడివరం, కాకినాడ రూరల్, కాకినాడ సిటీ, పెద్దాపురం, పిఠాపురం, తుని నియోజకవర్గాల మీదుగా యువగళం ముందుకు సాగిందని, పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నేపథ్యంలో 79రోజులపాటు సుదీర్ఘ విరామానంతరం రాజోలు నియోజకవర్గం పొదలాడ వద్ద నవంబర్ 27న పునఃప్రారంభమైన యువగళం 2.0లో ప్రజలు గతం కంటే రెట్టించిన ఉత్సాహంతో పాల్గొన్నారని గుర్తు చేశారు.

ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఇచ్ఛాపురం వరకు చేయాలనుకున్న యువగళం పాదయాత్రను యువనేత లోకేష్ అనివార్య పరిస్థితుల్లో విశాఖ జిల్లా అగనంపూడి వద్దే ముగించాల్సి వచ్చిందని, ఉమ్మడి విశాఖ జిల్లాలో 7రోజులు, 113 కి.మీ.లు మాత్రమే యాత్ర కొనసాగినప్పటికీ ప్రజలు అడుగడుగునా యువనేతకు బ్రహ్మరథం పట్టారని అన్నారు. లక్షలాది ప్రజలు, అభిమానులు, మహిళలు, టిడిపి-జనసేన కార్యకర్తలు యువనేతకు నీరాజనాలు పట్టారని, బహిరంగసభలలో మాటల తూటాలతో ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించారని చెప్పారు . యువగళం పాదయాత్ర సాగిన 97అసెంబ్లీ నియోజకవర్గాల్లో 70 చోట్ల యువనేత లోకేష్ బహిరంగసభల్లో ప్రసంగిం చారని ప్రకటనలో వివరించారు.

## కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి నాయకుల అరెస్టుపై నిరసన

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి నాయకులను పోలీసులు అరెస్టు చేయడంపై కుల వ్యవక్ష వ్యతిరేక పోరాట సమితి ఏలూరు జిల్లా కార్యదర్శి అందుగుల ఫ్రాన్సిస్ నిరసన వ్యక్తం చేశారు. మండలంలోని ముప్పనవారిగూడెంలో సోమవారం కెవిపి ఎస్ ఏలూరు జిల్లా కమిటీ కార్యదర్శి ఫ్రాన్సిస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఫ్రాన్సిస్ మాట్లాడుతూ 76వ రిపబ్లిక్ డే సందర్భంగా విజయవాడలో అంబేద్కర్ విగ్రహం మొదటి పీఠిక కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎ.మాల్యాద్రి నటరాజ్ కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు, తదితరులు అంబేద్కర్ విగ్రహం వద్దకు వెళుతున్న కెవిపిఎస్ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేసిన పోలీసులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చి, మనువాద రాజకీయాలను తీసుకువచ్చే విధంగా బిజెపి కుట్రలు చేస్తుందని ఆరోపించారు. ఆర్ఎస్ఎస్ ఆలోచనలతో కేంద్ర ప్రభుత్వం మత విద్వేషాలకు సిద్ధపడుతుంది అని అన్నారు. 2014లో కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు మతోన్మాద రాజకీయాలు చేస్తుందని, దాంట్లో భాగంగానే పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ ను అవమానించడం అన్నారు. అంబేద్కర్ అవమానించిన కేంద్ర హోం మంత్రి ను ప్రధానమంత్రి వెనకేసుకొచ్చారని విమర్శించారు.అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రిని పదవి నుండి తొలగించాలని నినాదాలు ఇచ్చారు. కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు కార్యదర్శి మాలయాద్రిని అరెస్ట్ చేసిన పోలీసులపై చర్య తీసుకోవాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ ఏలూరు జిల్లా కమిటీ సభ్యులు ఎ.సోమరాజు విజయ్, విక్రం, శివ తదితరులు న్నారు.

## వేలేరుపాడులో ముగ్గురిని వరించిన ఉత్తమ సేవా పథకాలు

ప్రజా భూమి, వేలేరుపాడు







వేలేరుపాడు మండలంలో ముగ్గురుని ఉత్తమ సేవ పథకాలు వరించాయి, తాసిల్దార్ వివి సత్యనారాయణ, సర్వేయర్ భూగరి ప్రియ దర్శిని, పోలీస్ కానిస్టేబుల్ జె రవిరాజులకు ఉత్తమ సేవా పథకాలు దక్కాయి. వీరందరికీ ఆదివారం రిపబ్లిక్ డే సందర్భంగా ఏలూరులో జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ప్రశంసా పత్రాలను అందించారు. వీరంతా ప్రభుత్వ కొలువులో ఉండి ప్రజలతో మమేకమై సేవలందించటం ను గుర్తించిన ప్రభుత్వం, ఉత్తమ సేవా పథకాలకు అర్హులుగా గుర్తించింది. ఈ సందర్భంగా వీరికి మండలంలోని పలు పార్టీల రాజకీయ నాయకులు, పాత్రికేయులు, ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## తేటగుంటలో యువగళం సంబరాలు కేక్ కట్ చేసిన తుని ఎమ్మెల్యే

ప్రజా భూమి తుని



తెలుగు దేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పాదయాత్రకు రెండేళ్ళు పూర్తయిన సందర్భంగా తుని నియోజకవర్గంలో తెలుగు దేశం శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.లోకేష్యువగళం తుని నియోజకవర్గంలో మూడు రోజుల పాటు సాగింది.అప్పటి పార్టీ ఇన్ ఛార్జ్,ప్రస్తుత ఎమ్మెల్యే యనమల దివ్య ఆధ్వర్యంలో లోకేష్ యువ గళం తొండంగి, తుని రూరల్ మీదుగా టౌన్లో గొల్ల అప్పారావు సెంటర్ వరకు కొనసాగింది.ఈపాదయాత్రలో లోకేష్ కాకినాడ సెజ్ రైతులు, మత్స్య కారుల తో ముఖాముఖి మాట్లాడి మీ సమస్యకు పరిష్కారం చూపించే బాధ్యత తనదేనంటూ భరోసా ఇచ్చారు.తేటగుంట వద్ద యువ గళం పాదయాత్ర 3వేలు మైలు రాయి దాటిన నేపథ్యంలో ఇక్కడ పైలాన్ ను ఆవిష్కరించారు. రెండేళ్ళ యువ గళం సంబరం పైలాన్ వద్దే జరుపుకున్నారు ముఖ్య అతిధిగా విచ్చేసిన ప్రభుత్వ విఫ్ యనమల విద్య కార్యకర్తల ఆనందోత్సవాల మధ్య కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు ఈసందర్భంగా యనమల దివ్య మాట్లాడుతూ యువగళానికి ఆనాటి ప్రభుత్వం ప్రతిబంధకాలు సృష్టించినా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తగ్గేదేలే అన్నట్టుగా యాత్రను విజయవంతంగా ముగించి ప్రజల కష్టాలు తెలుసుకున్నారని కూటమిని అధికారంలోకి తీసుకుని వచ్చారన్నారు.ఇప్పుడు ప్రజల ఆశలు ఆకాంక్షలు నెరవేర్చే దిశగా ప్రణాళికలు అమలులో ముందడుగు వేస్తున్నారన్నారు.ఈకార్యక్రమంలో సీనియర్ నేతలు యనమల రాజేష్, సుర్ల లోవరాజు చింతంనీడి అబ్బాయి మోతుకూరి వెంకటేష్ ,యనమల లక్ష్మణరావు, చిటికెల శ్రీనివాసరావు, పప్పు నవీన్,పోసిన నందిబాబు,అరిగెల నర్సింహమూర్తి,రొంగలి అబ్బులు తమరాన సత్యనారాయణ,గజ్జి అప్పలరాజు,గజ్జి రాంబాబు, కొల్లు సూర్యనారాయణ,జక్కాన రాము నాయుడు, చొక్కా కాశీ,పూడి సత్యవేణి,చోద్రాజు చిరంజీవి రాజు,సిద్దా రాంబాబు,సుర్ల బోడయ్య,సాకా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## అన్నా క్యాంటీన్ లో అన్నదానం చేసిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

### ఈ వారం దాత గోకవరం మండలం తెలుగుదేశం పార్టీ

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక కాకినాడ రోడ్డులో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత మూడు సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు ఈ వారం గోకవరం మండలం తెలుగుదేశం పార్టీ ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఈ అన్నా క్యాంటీన్ ను కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ పేదవాడి ఆకలి తీర్చాలని తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ స్ఫూర్తితో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ జగ్గంపేటలో గత మూడు సంవత్సరాలుగా దాతల సహకారంతో అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని ప్రభుత్వం జగ్గంపేటలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసే వరకు దాతల సహకారంతో కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, బుర్రి సత్తిబాబు, దేవరపల్లి మూర్తి, జాస్తి వసంత్, భూపాలపట్నం ప్రసాద్, రాయి సాయి, బద్ది సురేష్, కోడూరి రమేష్, ఎండి కాజా, గారపాటి మధు, ముక్క పాలు బాబు, గుడివాడ శివ, గె డ్డం కృష్ణమోహన్, ప్రేమ స్వరూప్ బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లయ్యపేట్లో ముగిసిన క్రికెట్ టోర్నీ

### విజేతలకు బహుమతుల ప్రదానం

ప్రజా భూమి తుని



తొండంగి మండలం ఎల్లయ్యపేట్లో క్రీడా స్ఫూర్తి వెల్లువిరిచింది. సీనియర్ క్రికెటర్ చొక్కా జగన్నాధ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈటోర్నీలో పలుచోట్ల గెలుపు కోసం సర్వ శక్తులు ఒడ్డి పోరాడాయి.పైనల్స్ ఎల్లయ్యపేట , హుకుంపేట జట్ల మధ్య జరిగిన హోరాహోరీ పోరులో అంతిమ విజయం ఎల్లయ్య పేట జట్టును వరించింది.అనంతరం ఆటీమ్ కు నిర్వాహకులు కప్ను అందజేసారు

## మెరిట్ విద్యార్థినులను ప్రోత్సహిస్తాం

### గర్ల్స్ కాలేజ్ చైర్మన్ దంతులూరి బాబు

ప్రజా భూమి తుని



కార్పోరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ విద్యా సంస్థలను ధీటుగా అభివృద్ధి పరుస్తుందని తుని మహిళా జూనియర్ కాలేజ్ అభివృద్ధి కమిటీ చైర్మన్ దంతులూరి బాబు చెప్పారు.ప్రిన్సిపాల్ విజయలక్ష్మీ అధ్యక్షత జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బాబు మెరిట్ విద్యార్థులకు ప్రైజ్ మనీ,స్టడీ మెటీరియల్ అందజేసారు.ఈసందర్భంగా విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడిన బాలు అధ్యాపకుల విద్యానైపుణ్యంతో మహిళా కళాశాల ఉత్తీర్ణత శాతంలో జిల్లాలో మంచి ఫలితాలను సాధించిందన్నారు.కళాశాలకు మరిన్ని మౌళిక సదుపాయాల కల్పనకు కృషి జరుగుతుందని చెప్పిన ఆయన ఎమ్మెల్యే యనమల దివ్య దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నారని చెప్పారు.ఈకార్యక్రమంలో మోహన్ కృష్ణ ప్రసాద్,ఎం.శ్రీనివాస్,గిరి, రామకృష్ణ, రెడ్డి రత్నం తదితరులు పాల్గొన్నారు

## జిల్లా ఉత్తమ ఆరోగ్య విస్తరణ అధికారిగా భాస్కరరావు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



జిల్లా ఉత్తమ ఆరోగ్య విస్తరణ అధికారిగా కోమటి భాస్కరరావు కు అవార్డు ఆదివారం లభించింది. కాకినాడ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో డిఎం అండ్ హెచ్ ఓ ఎం జె నరసింహ నాయక్ చేతులమీదుగా గెద్దనాపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య విస్తరణదిగారిగా పనిచేస్తున్న కె భాస్కర్ రావు ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత కోమటి భాస్కరరావు మాట్లాడుతూ వృత్తిపట్ల అంకితభావంతో పనిచేస్తే అవార్డులు వాటి అవే వస్తాయన్నారు. మన విధి నిర్వహణలో ఏ ప్రాంతమైన అక్కడ ప్రజలతో మమేకమై నాడు వారు తనని సొంత బిడ్డలా చూసుకుంటారని తెలిపారు. తాము నిర్వహించే వృత్తి లో భాగంగా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారికి ఆరోగ్య పరిరక్షణకై సంబంధించిన సూచనలు సలహాలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను నేర్పడం ద్వారా ప్రజలకు మరింత చేరువవుతామన్నారు. ఈ అవార్డు రావడంతో తనకు మరింత బాధ్యత పెరిగిందన్నారు. సోమవారం డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ పి సరిత (పెద్దాపురం డివిజన్) గెద్దనాపల్లి ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యురాలు సిహెచ్ జ్యోతి మణిమాల, వైద్యులు ఎస్ అభిషేక్. ఆరోగ్య పరిరక్షకుడు ఎస్వీ రమణ కార్యాలయం సిబ్బంది భాస్కరరావును అభినందించారు.

## చిక్కిరెడ్డి సత్తిబాబు సోదరున్ని పరామర్శించిన బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు చిరుకూరి రాంకుమార్

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ గౌరవ పూర్వ అధ్యక్షులు చిలుకూరి. రామ్ కుమార్ చిక్కిరెడ్డి సత్తిబాబు సోదరులు చిక్కిరెడ్డి రాంబాబు అనారోగ్యంతో విషయం తెలిసిన వెంటనే ఆయన సోమవారం పరామర్శించారు. వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని, ఓర్పును ప్రసాదించాలని వారి కుటుంబానికి సానుభూతి తెలియజేసారు. రామ్ కుమార్ వెంట మండల రూరల్ యువ మొర్చా అధ్యక్షులు. గరికి నాగు మండల పూర్వ అధ్యక్షులు కురాకుల రాజా ఉపాధ్యక్షులు గొడుగు నల్లాబ్బాయి యర్రమిల్లి గంగారావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## రమణయ్యపేటలో బిజెపి జెండా దిమ్మ ఆవిష్కరణ చేసిన మండల రూరల్ అధ్యక్షులు నీలి సురేష్

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం రూరల్ మండలం రమణయ్యపేట గ్రామంలో సోమవారం భారతీయ జనతా పార్టీ మండల రూరల్ అధ్యక్షుడు నీలి సురేష్ ఆధ్వర్యంలో జెండా దిమ్మ నిర్మాణం చేయడం జరిగింది. యువ మోర్చా అధ్యక్షుడు గరికి నాగు నిర్మాణం చేయగా ఈ యొక్క కార్యక్రమంలో రూరల్ మండల పూర్వ అధ్యక్షుడు కూరాకుల రాజా మాట్లాడుతూ ఈ గ్రామ జండాదిమ్మతో కలిపి రూరల్ మండలం మొత్తం జెండా దిమ్మల నిర్మాణం చేయడం జరిగింది. అని కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ నాకు అప్పజెప్పిన బాధ్యత పూర్తి చేశానని నేడు భారత దేశానికి చేస్తున్న సేవకుగాను రాజా మాట్లాడుతూ పార్టీకి నేను రుణపడి ఉంటాను అని రాజా తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ నాయకులు ఇరు. మునీశ్వరరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## గ్రామీణులకు మెరుగైన వైద్యసేవలు

### ప్రభుత్వ విఫ్ యనమల దివ్య

ప్రజా భూమి కోటనందూరు



విద్యావైద్య పరంగా తుని నియోజక వర్గాన్ని ప్రగతి పథంలో నడిపిస్తానని ప్రభుత్వ విఫ్, యనమల దివ్య అన్నారు.మండల కేంద్రం కోటనందూరు లో ఏర్పాటు చేసిన అధికారిక కార్యక్రమాలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతనంగా నిర్మించిన గోకులం షెడ్డు కు ప్రారంభోత్సవం చేసిన యనమల విద్య అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు.ఇక్కడ బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆసుపత్రికి సమకూర్చవల్సిన వసతులు ఇతర వసతులపై ఆరా తీసారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణులకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పిస్తామన్నారు. మండల టిడిపి అధ్యక్షుడు గాడి రాజబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ నేతలు యనమల రాజేష్, సుర్ల లోవరాజు, చింతంనీడి అబ్బాయి, మోతుకూరి వెంకటేష్,మండల నాయకులు చిరంజీవి రాజు, పెంటకోట భాస్కర సత్యనారాయణ,లోవ చైర్మెన్ గొర్లి అచ్చియ్యనాయుడు అంకంరెడ్డి రమేష్, వెలగా వెంకటకృష్ణారావు,బోడపాటి సత్యనారాయణ,పెనుమచ్చ నాగేశ్వరరావు, బంటుపల్లి వెంకటేశ్వరరావు,, అంకారెడ్డి రాజశేషు, ప్రవీణ్,షేక్ నవాబ్ జానీ, అంకంరెడ్డి బుల్లి బాబు,రుత్తల శ్రీనివాస్,నెమ్మాది సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చెప్పులు అరిగిపోయేలా తిరుగుతున్న మా గోడు పట్టించుకోని అధికారులు

**ప్రజా సమస్యల పరిష్కారం అంటూ కూటం ప్రభుత్వం ఏర్పాటు చేసిన దినాన్ని అధికారులు గైర్హాజరు.**

**గిరిజన సమస్యలు పట్టించుకోని ప్రభుత్వ అధికారులు..**

**నిరసన తెలిపిన సిపిఐ ఎమ్మెల్ వినోద్ మిశ్రా ఆర్గనైజింగ్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి కోసిరెడ్డి గణేష్.**

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం




ఏలేశ్వరం మండలం జే అన్నవరం పరిమితడక గ్రామాలలో దశాబ్దాలు తరబడి నివాసముంటున్న నిరుపేద భూమిలేని గిరిజనులు సాగు చేసుకుంటున్న రాజవొమ్మంగి అటవీ శాఖ పరిధిలోని అడ్డతీగల మండలం 59 కొత్తూరు పాడు లో ఉన్న కొండపోడు లో 150 కుటుంబాలు ఒక్కొక్క కుటుంబం మూడు ఎకరాల వంతున, లేదా నాలుగు ఎకరాలు వంతున జీడి మామిడి తోటలు వేసుకుని జీవనోపాధి పొందుతున్నారు. ఈ నేపథ్యంలో వారు సేద్యం చేస్తున్న కొండపోడు భూములకు పట్టాల ఇవ్వాలంటూ గత 40 సంవత్సరాలుగా రంపచోడవరం సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారులకు పెద్దాపురం ఆర్డిఓ కార్యాలయం ఏలేశ్వరం మండల తాసిల్దార్ కార్యాలయం తో పాటు కాకినాడ కలెక్టరేట్కు తిరిగి తిరిగి అలసి సొలసిపోయిన పరిస్థితి ఉంది.

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక వీరిలో కొత్త ఆశలు చిగురించాయి. ఈ పరిస్థితులలో పెద్దాపురం ఆర్డీవో కార్యాలయానికి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వెళ్ళి ఫిర్యాదు చేయగా ఆయన అందుబాటులో లేదని కార్యాలయంలో ఉన్న సిబ్బంది తెలపడంతో తిరిగి ఏలేశ్వరం మండల్ తాసిల్దార్ కార్యాలయంలో ఆ ఫిర్యాదులను అందజేయవలసిందిగా పెద్దాపురం ఆర్డీవో కార్యాలయం సూచన మేరకు వెళ్ల గా ఏలేశ్వరం తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ గాని డిప్యూటీ తాసిల్దార్ గాని బి గుమస్తా గాని సి గుమస్తా గాని మరి ఎవరు లేకపోవడంతో వారి ఆశలపై నీళ్లు జల్లుండట్లయింది. దీంతో నిరాశ చెందిన గిరిజనులు ఏలేశ్వరం తాసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ ఎమ్మెల్యే పార్టీ ఆర్గనైజింగ్ రాష్ట్ర కార్యదర్శి కోసిరెడ్డి గణేష్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా చేశారు. ఈ 40 సంవత్సరాలలో అధికారుల చుట్టూ తిరిగి తిరిగి విసిగి వేసాగిన గిరిజన కుటుంబాలు రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో రిట్ పిటేషన్ దాఖలు చేయగా కోర్టు వారికి గత సంవత్సరం అక్టోబర్ 26 వ తారీఖున అనుకూలంగా ఆదేశాలు ఇచ్చినట్టుగా కోసిరెడ్డి గణేష్ తెలిపారు. ఈ వ్యవహారంపై అధికారులు నీకు తేల్చి గిరిజనులకు కొండపోడు పట్టాలు ఇప్పించాలని డిమాండ్ చేస్తూ కొసిరెడ్డి గణేష్ గిరిజనులతో తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ విషయాన్ని ప్రభుత్వ ఉన్నతాధికారులు సీరియస్ గా తీసుకొని గిరిజనులకు న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పరిమితడక జే అన్నవరం గ్రామాలకు చెందిన గిరిజనులు గిరిజన సంఘ నాయకులైన నాగులపల్లి అర్జునుడు మాడెం బాబురావు తీగల రాజారావు బలువు చెన్నయ్య జగటాపు రాజబాబు వినపర్తి రాంబాబు చింత దేవి ఎదుర్లపల్లి ప్రభ తీగల వీరబాబు గడపల మంగ దొరా వెంకన్న బాబు జనతా వెంకయ్యమ్మ రేపల్లె పేరంటాలు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా నాయకత్వంలో మండల గిరిజనులు పెద్దాపురం ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా

**సాగులో ఉన్న గిరిజనుల కొండపోడు భూములకు పట్టాలు ఇవ్వాలనిహైకోర్టు ఆర్డర్ ఇచ్చిన నిర్లక్ష్యం చేస్తున్న పెద్దాపురం సబ్ డివిజన్ రెవిన్యూ అధికారుల కు నిరసన**

ప్రజా భూమి ప్రతినిధి పెద్దాపురం




గత 40 సంవత్సరాలుగా. ఏలేశ్వరం మండలం జె.అన్నవరం లో గ్రామ కొండ కమ్మరి కులానికి చెందిన 60 మంది ఎస్టీలు మర్రివీడు పంచాయతీ లాల్లో పరిమితడక గ్రామ కొండ దొర కులం చెందిన ఎస్టీలు 90 మంది కలిసి మండల సరిహద్దులో గల. అడ్డతీగల మండలం 59 కొత్తూరు పాడు గ్రామ పరిధి రాజువొమ్మంగి అటవీ రేంజ్ లో ఉన్న కొండపోడు భూమిని 40 సంవత్సరాలుగా ఒక్కొక్క కుటుంబం 3 ఎకరాలు నుంచి 4 ఎకరాలు చొప్పున సాగు చేసుకుంటూ జీడి మామిడి తోట వేసుకుని జీవిస్తున్నారు. కొండపోడు భూములకు పట్టాలు ఇప్పించాలని కోరుతూ రంపచోడవరం ఐటీడీఏ పీవో కి పెద్దాపురం ఆర్డిఓ అధికారుల వద్దకు తిరిగి తిరిగి ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయ స్థానాన్ని ఆశ్రయించగా గిరిజనులకు పట్టాలు ఇవ్వాలని కోర్టు గత సంవత్సరం అక్టోబర్ నెల 26వ తేదీన కోర్టు ఆదేశాలు ఇచ్చింది. రాష్ట్ర న్యాయస్థానం ఇచ్చిన ఆర్డర్ ని అమలు చేయకుండా అధికారులు కాలయాపన చేస్తున్నారని ఆరోపిస్తూ ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. నేటికీ కూడా ఆ కొండ పోడు భూములకు పట్టాలు మంజూరు చేయ లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు తక్షణం అధికారులు ఈ సమస్యపై పరిష్కారం చేసి గిరిజనులకు న్యాయం చేయాలని పెదాపురం ఆర్డిఓ వారిని కోరుతూ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో. సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా పార్టీ ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ గిరిజన సంఘం నాయకులు నాగులపల్లి అర్జునుడు మాడెం బాబు రావు. తీగల రాజారావు. బలువు చెన్నయ్య. జిగటాపు రాజ బాబు పినపర్తి రాంబాబు చింత దేవి వెదురుపల్లి ప్రభ తీగల వీరబాబు గడపలమంగా దోర వెంకన్న బాబు చింత వెంకయ్యమ్మ రేపల్లె పేరంటాలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు




## ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్న సీఐ పెద్దిరాజు..

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



ఉత్తమ సేవా పురస్కారాన్నిజిల్లా కలెక్టర్ షణ్ముహన్ సాగిలి చేతుల మీదగా కాకినాడ రూరల్ సర్పవరం పోలీస్ స్టేషన్ సీఐ పెద్దిరాజు అందుకున్నారు. గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని కాకినాడ పోలీస్ ప్రేరేడ్ గ్రౌండ్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఉత్తమ సేవా పురస్కారం పత్రాన్ని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్ము హన్ సాగిలి అందజేయడం జరిగింది. కాకినాడ సర్పవరం పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలను కాపాడడంలో ఆయన కృషి మరువలేనిది సిఐగా వచ్చిన తక్కువ కలం లోనే యువతపై దృష్టి సాధించి చెడు అలవాట్లకు పోకుండా సన్మార్గంలో నడిపేందుకు యువకుల తల్లిదండ్రులకు యువకులకు ఎప్పటికప్పుడు కౌన్సిలింగ్ ఏర్పాటు చేసి వారు మంచి మార్గంలో వెళ్లేందుకు తన వంతు కృషి చేశారు. అలాగే శాంతి భద్రతలను కాపాడడంలో ఎస్పీ, డి.ఎస్.పిల ఆదేశాలతోతన మార్కు చూపించారు.ఈ సందర్భంగా సిఐ పెద్దిరాజు మాట్లాడుతూ నాకు సహకరించిన ఎస్పీ, డి.ఎస్.పి వారికి మరియు నాతోటి సిబ్బందికి కృతజ్ఞతలు అని నాకు సహకరించిన వారికి ధన్యవాదాలు అని తెలిపారు.

### విజయవంతంగా జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

## క్రీడ సంస్కృతిక సమ్మేళన కార్యక్రమాలు....

**అలరించిన ఆట పాటలు.... ప్రేక్షకులను ఆకట్టుకున్నచిన్నారుల విచిత్ర వేషధారణ...**

**క్రీడల్లో ప్రతిభావంతులకు భారీ నగదు బహుమానం... జెకె సిటీ జ్ఞాపికలు అందజేత....**



ప్రజాభూమి చింతూరు





అల్లూరి సీతారాముల జిల్లా చింతూరు మండల కేంద్రంలో తెలుగువారి ప్రియమైన పెద్ద పండుగ సంక్రాంతి సందర్భంగా ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకె సిటీ ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ సారధ్యంలో 40 రోజుల పాటు జరిగిన అంతర్రాష్ట్ర క్రికెట్, వాలీబాల్ పోటీలు ఆర్చరీ, ఫుట్బాల్, ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగింది. క్రీడల్లో విజేతలైన వారికి గణ తంత్ర దినోత్సవ సందర్భంగా క్రీడాకారులకు కళాకారులకు ప్రోత్సాహకాలను అందజేయడం జరిగింది. జమాల్ ఖాన్ స్థానిక అధికారులు ప్రజా ప్రతినిధులు తొలుత జ్యోతి ప్రజ్వలన చేశారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో కళ వేదికపై పాల్వంచకు చెందిన ఎస్కే హుస్సేన్ చింతూరు చల్లని పల్లె తల్లి అని పాటను ఆలపించారు. ములుగు జిల్లాకు చెందిన మార్తా రవి పలు చలనచిత్రాల్లోను ఈటీవీ జబర్దస్త్ అంతర్జాతీయ కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రముఖ ఇంద్ర జాలికుడు అద్భుత ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంది. మండలంలోని పలు విద్యాసంస్థలకు చెందిన బాల బాలికలు చిన్నారుల ఫ్యాషన్ షో తో పాటు స్వతంత్ర సమరయోధుల వేషధారణలు, నేటి సమాజంలో సెల్ఫోన్ వాడకంపై యువత సామాజిక స్పృహను కోల్పోవడం సెల్ఫీలతోనే సరిపెట్టుకోవడం విద్యార్థులు సెల్ఫోన్ వినియోగం దుష్ప్రభావ సందేశాన్ని అందజేసే విధంగా చేసిన ప్రదర్శన స్ఫూర్తిదాయకంగా నిలిచింది. మూడువేల కు పైగా ఈ కార్యక్రమానికి ప్రేక్షకులు హాజరై విజయవంతం గా కార్యక్రమం కొనసాగింది. జమాఖాన్ ఉద్దేశించి పలువురు మాట్లాడుతూ ఏజెన్సీ నాలుగు మండలాలో నే కాకుండా పొరుగు రాష్ట్రాలైన ఒరిస్సా ఛత్తీస్గఢ్ లో కూడా ట్రస్ట్ ద్వారా అనేకమంది వరద బాధితులకు, అగ్ని బాధితులకు, వికలాంగులకు, అనాథలకు ట్రస్ట్ ద్వారా లక్షలాది రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగిందన్నారు. 2022 నుండి 23 సంవత్సరకాలంలో 31, 40,000 బాధితులకు వస్తు నగదు రూపేనా సహాయం అందజేయడం జరిగిందన్నారు. 2023 నుండి 2020 నాలుగు వరకు సంవత్సర కాలంలో 44 లక్షల 30 వేల రూపాయల ఖర్చుతో వివిధ గ్రామాల్లో బోర్లు వేసి నీటి ఎద్దడిని తీర్చడం జరిగింది. వరద బాధితులకు ఇల్లు కోల్పోయిన వారికి ఇంటి నిర్మాణ సామాగ్రి, నిత్యవసర వస్తువులు బట్టలు వంట పాత్రలతో సహా నగదు పైకాన్ని కూడా అందజేయడం జరిగింది. అర్థ శతాబ్దపు అంధకారాన్ని బ్రిడ్జిపై విద్యుత్ లైట్లను 70 వేల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసి వెలుగులు నింపారని కొనియాడారు. నిర్ణయ సంఘం నడుపుతున్న వృద్ధ అనాధ ఆశ్రమాన నిర్మాణానికి 1,50,000 విలువ చేసే పై కప్పును ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. చింతూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో త్రాగునీరు సమస్య తెలిపిన అధికారుల మాట ప్రకారం 65 వేల రూపాయల వ్యయంతో మంచినీటి బోరు ఏర్పాటు. మారుమూల గ్రామాల్లో రహదారి సౌకర్యం కల్పించడం, వీధిలైట్లు సొంత ఖర్చులతో ఏర్పాటు చేశారని ఇంకా నాలుగు మండలాల్లో ఏంటి యజమానులు అకాల మరణం చెందిన బాధిత కుటుంబాలకు తక్షణసాయంగా 5000 రూపాయలను అందజేయటం ప్రమాదంలో కాళ్లు కోల్పోయిన వారికి సొంత ఖర్చులతో జైపూర్ కాళ్ళను ఏర్పాటు చేశారు. ఇలా అనేక సహాయ కార్యక్రమాలపై జమాల్ ఖాన్ ట్రస్ట్ ను వారి సేవలను కొని ఆడారు. అనంతరం లక్కీ డ్రా ద్వారా పలువురికి విలువైన వస్తు వులు వేదికపై అందజేశారు. అనంతరం గోల్డ్ మెడల్ గ్రహీత మధు చందన వెయిట్ లిఫ్టర్ కు గంగాధర్ కు స్థానిక యువత జెకె సిటీ సన్మానం నిర్వహించారు. జమాల్ ఖాన్ను కూడా సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జెకె సి టీ ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్, తనయుడు ఇమ్రాన్ ఖాన్, అబ్రార్ ఖాన్, అటవీ శాఖ అధికారి తిమ్మ సాయి, సిపిఎం మండల కార్యదర్శి పల్లపు వెంకట్, బిజెపి మండలాధ్యక్షులు దాసరి వెంకటరమణ, వైస్ ఎంపీపీ సుధాకర్ చిన్ని, టిడిపి నాయకులు పి సాల్మన్ రాజు, ముత్యాల శ్రీరామ్, పొదిలి రామారావు, నరసింహారావు, సురేష్ చౌదరి, జనసేన మండలాధ్యక్షులు మడివి రాజు, కూనవరం మండలాధ్యక్షుడు చందు, రసూల్, విఆర్ పురం మండల మహిళా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, జెకె సిటీ ట్రస్ట్ సభ్యులు ఎస్ కె రియాజ్, జీవన్ కుమార్, ఎస్కే షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి విజన్ క్లబ్ వారి సహకారంతో దివ్యాంగుడికి ట్రై సైకిల్ పంపిణీ

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం వాసవి విజన్ క్లబ్,వారు, గణతంత్ర దినోత్సవము సందర్భముగా అంగ వికలుడైన పోతిరెడ్డి వీరారెడ్డికి ట్రై సైకిల్ గ్రంధే వీరయ్య ఆర్థిక సహకారముతో చెన్నకేశవ స్వామి దేవాలయము నందు ట్రై సైకిల్ తాళములను గ్రంధే వీరయ్య చేతుల మీదుగాఇవ్వడము జరిగినది, ఈ కార్యక్రమమునకు ప్రెసిడెంట్: లింగం పూర్ణచంద్రరావు, సెక్రటరి మోటపోతుల కిషోర్ కుమార్, ట్రెజరర్: ధారా సుబ్బారావు, ఐ.ఇ.సి.ఆఫీసర్స్: దేసు వెంకట ప్రసాదరావు, సూరే ఉమాదేవి ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్: పోలేపల్లి వెంకట లక్ష్మీనారాయణ, రీజియన్ చైర్ పర్సన్: నారాయణం వెంకటేశ్వర్లు, క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు: వెలుగూరివెంకటేశ్వర్లు,బిజెపి పట్టణ అధ్యక్షులు:పైడిమర్రి రామచంద్ర, పుర ప్రముఖులు పాల్గొనడము జరిగినది, కార్యక్రమానంతరం అందరికీ అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగింది

## వివేకానంద విద్యాపీఠంలో రామాయణం పై పోటీ పరీక్షలు నిర్వహణ

### గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసిన విశ్వహిందూ పరిషత్

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం వివేకానంద విద్యాపీఠంలో శ్రీరామ చంద్రమూర్తి ప్రధమ వార్షికోత్సవం సందర్భంగా విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి శెట్టి వీరా రావుఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో రామాయణం పోటీ పరీక్షలు నిర్వహించారు.గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ పరీక్షల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థిని విద్యార్థులకు ప్రశంషా పత్రాలు అందించారు.అనంతరం ఇమ్మడిశెట్టి వీరా.రావు మాట్లాడుతూ రామాయణ,మహాభారతాలపై అవగాహనను పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చిన్న పిల్లలకు చిన్నతనం నుంచి రామాయణ మహాభారతాలపై అవగాహన కలిగి ఉంటే మంచిదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం నిర్వాహననుజిల్లా దుర్గా వాహిని, సంయోజక అధ్యక్షురాలు గోల ఆపర్ల వారి సహకారంతో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కె శేషగిరిరావు,ప్రాంత గో సంరక్షణ ప్రముఖ పీ బ్రహ్మానందరెడ్డి,వివేకానంద విద్యాపీఠం ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయ ఉపాధ్యాయునీలు పాల్గొన్నారు...

## ఉత్తమ సేవలకు గాను కృష్ణారావు కు ప్రశంశలు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి పివి కృష్ణారావుకు ఉత్తమ సామాజిక సేవకు గానూ ప్రశంసా పత్రం లభించింది. కృష్ణారావు సేవలను గుర్తించిన ప్రభుత్వం, గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రశంసా పత్రాన్ని అందజేసింది. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ దామోదర్ ల చేతుల మీదుగా కృష్ణారావు ఈ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ మార్కాపురం ప్రాంతంలో తాను చేసిన సేవలను గుర్తించి, తనను ప్రశంసా పత్రంతో అభినందించిన జిల్లా అధికారులకు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరింత సమయం కేటాయించి ప్రజలకు సేవ చేసేందుకు ముందు ఉంటానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.కాగా బీజేపీ నాయకులు కృష్ణారావు కు ఉత్తమ సేవా ప్రశంశా పత్రం రావడం పట్ల ఆయన మిత్రులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న పంచాయతీ సెక్రెటరీ మోహన్ రావు

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం మండలం రాయవరం గ్రామ పంచాయతీ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న ఎస్ మోహన్ రావు. ఒంగోలులో76వ. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఒంగోలు నందు జరిగిన వేడుకల్లో జిల్లా ఎస్పీ ఏ దామోదర్ జిల్లా కలెక్టర్ తమిమ్ ఆన్సరియా చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు ఈ సందర్భంగా మోహన్ రావు మాట్లాడుతూ . రాయవరం తాను చేసిన సేవలను గుర్తించి తనకు ఉత్తమ అవార్డు అందించిన జిల్లా అధికారులకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు భవిష్యత్తులో గ్రామ ప్రజలకు మరింత సమయం కేటాయించి ప్రజలకు సేవ చేసేందుకు ముందు ఉంటాను అని ఆయన అన్నారు

## ప్రజా భూమి క్యాలెండర్ ఆవిష్కరించిన ప్రతాప్ స్వామీజీ

ప్రజాభూమి, రామచంద్రపురం



ప్రజాభూమి తెలుగు దినపత్రిక 2025 సంవత్సరం క్యాలెండర్ ను ఏకవీర సేవ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ ప్రతాప్ స్వామీజీ సోమవారం ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా భూమి దినపత్రిక నిజాలను నిర్భయంగా ప్రచురిస్తూ అంచలంచెలుగా ఎదుగుతూ అన్ని జిల్లాల్లోనూ మంచి ఆదరణతో ముందుకు వెళుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయలచెరువు సర్పంచి మాదాసి మురుగయ్య, ఫౌండేషన్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఆదమరిసి ప్రయాణిస్తే వారి ప్రాణాలు గాల్లోనే

### కాండ్రాగుల గ్రామ శివారున రోడ్డు మధ్యలో పడిని భారీ గుంత

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట నుండి యర్రవరం వెళ్లే రింగు రోడ్డు రహదారిలో నిత్యం వాహనదారులు ప్రయాణిస్తుంటారు,జగ్గంపేట మండలం కాండ్రాగుల గ్రామ శివారున రోడ్డుకి మధ్యలో వాహన దారులుకు ప్రమాదకరంగా భారీ గుంత ఏర్పడింది, గ్రామ శివారున మలుపులో ఈ భారీ గుంత ఏర్పడి నెలలు గడుస్తున్నా అధికారులు పట్టించు కోవడం లేదని వాహన దారులు వాపోతున్నారు, ఎవరన్నా వాహన దారులు గుంతను గమనించగుండా ప్రయాణించి గుంతలో పడితే వారి ప్రాణాలు గాల్లోనే పోతాయని వాహన దారులు భయందోళన చెందుతున్నారు, ఇప్పటికి అయినా ఉన్నత అధికారులు స్పందించి వాహన దారులు ప్రాణాలు కాపాడాలని కోరుతున్నారు.

## సంవిధాన్ గౌరవ్ అభియాన్ రాజ్యాంగ సమ్మాన్ కార్యక్రమం

ప్రజా భూమి మార్కాపురం



సంవిధాన్ గౌరవ్ అభియాన్ రాజ్యాంగ సమ్మాన్ కార్యక్రమంలో భాగంగా మార్కాపురం పట్టణంలోని బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యురాలు కార్యక్రమం ఇన్చార్జ్ అయిన శాసనాల సరోజినీ ఆధ్వర్యంలో పట్టణంలోని హరిజనవాడ కాలనీలో బస్తీ వాసులతో కలిసి పార్టీ శ్రేణులు సహపంక్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బస్తీ వాసులతో కలిసి అల్పాహారాన్ని స్వీకరించి వారితో వారి సమస్యలను తెలుసుకుంటూ కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా శాసనాల సరోజినీ మాట్లాడుతూ రాజ్యాంగం అమ ల్లోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ అనేక సందర్భాల్లో రాజ్యాంగాన్ని అవమానించిందని. నరేంద్ర మోడీ పాలనలో రాజ్యాంగాన్ని గౌరవిస్తూ భారత సంవిధాన్ దివాస్ గా ఘనంగా జరుపుతున్నామని. అంబేద్కర్ గొప్ప జాతీయ వారి అని, ఆయన రాజ్యాంగంలో పొందుపరిచిన అనే అంశాలను కాంగ్రెస్ పార్టీ తూట్లు పొడిచి అంబేద్కర్ అవమానించింది అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నిజమైన దళితులకు న్యాయం జరగాలని ఆయన ఆశించారని ఆయన ఆశయాలను నరేంద్ర మోడీ దేశంలో కొనసాగిస్తున్నారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అనవసర విమర్శలను ఎక్కుపెట్టి దేశ ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రవర్తించే తీరు ఆ పార్టీ విధానానికి సూచికాని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పాదర్తి ఆంజనేయులు, నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు జిల్లా మహిళా నాయకురాలు మధ్య లక్ష్మి, మొర్రిబోయిన చిన్నయ్య, పలువురు బీజేపీ నాయకులు కార్యకర్తలు, బస్తీ వాసులు పాల్గొన్నారు.

## ఈద్గా స్థలంలో నిర్మాణంలో ఉన్న కమ్యూనిటీ మహల్ ను పరిశీలించిన ఎమ్మెల్యే పులివర్తి నాని ..!

### -ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించినమతపెద్దలు..

ప్రజాభూమి,చంద్రగిరి:



చంద్రగిరి రెడ్డివారిపల్లి సమీపంలో ఈద్గా వద్ద నిర్మాణంలో ఉన్న కమ్యూనిటీ మహల్ ను చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ముస్లిం మత పెద్దలతో కలిసి పరిశీలించారు. కమ్యూనిటీ హాల్ పరిశీలించడానికి వచ్చిన ఆయనకు ముస్లిం మత పెద్దలు ఘన సన్మానం చేశారు.ఈకమ్యూనిటీహాల్ కు1కోటి 60 లక్షల రూపాయలతో అభివృద్ధి చేయడం జరిగిందనిమత పెద్దలు ఎమ్మెల్యేకు తెలిపారు. అంతేకాకుండా ఈద్గా స్థలంలో డైనింగ్ హాల్ ఏర్పాటు చేయాలని మత పెద్దలు ఎమ్మెల్యేను కోరడంతో తక్షణమే తుడా అధికారంతో మాట్లాడి డైనింగ్ హాల్ కు కావలసిన ప్రతిపాదనను సిద్ధం చేసి త్వరలోనే అమలు పరచాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే చేసిన సహాయానికి మత పెద్దలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మండలంలో76వగణతంత్రదినోత్సవవేడుకలు..!

ప్రజాభూమి,చంద్రగిరి:




చంద్రగిరి మండలం లో76వ గణతంత్ర దినోత్సవవేడుకలను ఘనంగా జరుపుకున్నారు. చంద్రగిరి పట్టణములోప్రతి ప్రభుత్వకార్యాలయాల్లో,ప్రభుత్వ,ప్రైవేటుపాఠశాలల్లో 76వ భారత రాజ్యాంగ గణతంత్రదినోత్సవ సందర్భంగా జాతీయ జెండానుఎగురువేశారు.ఈ సందర్భంగా తహశీల్దార్కార్యాలయంలో తహశీల్దార్ శివ రామ సుబ్బయ్య మహాత్మా గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకుపూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవోశేఖర్, పంచాయతీ కార్యాలయంలోఈవోమహేశ్వరయ్య,సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సబ్ రిజిస్టర్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. .అనంతరం మదారసకరస్పాండెంట్ మొగల్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ విద్యార్థులకు 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేశారు.స్వాతంత్ర సమరయోధులను స్మరించుకొని వారి ఆదర్శాలకు పునరంకితంకావాలని పిలుపునిచ్చారు.పంచాయతీ ఈవోమహేశ్వరయ్య మాట్లాడుతూ పౌరులం దరినీ ఒకే ప్రజాస్వామ్య వ్యవస్థలో నడిపించడానికి స్వాతంత్ర్యపోరాట ఆశయాలను నెరవేర్చడానికి మహామహులు రూపొందించిన రాజ్యాంగం అమలులోకి వచ్చిన శుభవేళ స్మరించుకుంటూ అందరికీ రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపారు.ఈ ఈ కార్యక్రమంలో ఎంఈఓ లలిత కుమారి,భాస్కర్ బాబు,మదారసహెచ్ఎంముబారక్ జాన్,మండల అధికారులు, నాయకులుపాల్గొన్నారు.

## వాసవి విజన్ క్లబ్ ఆధ్వర్యంలో76 వ గణతంత్ర దినోత్సవం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం వాసవి విజన్ క్లబ్, మార్కాపురం వారు 76వ గణతంత్ర దినోత్సవమును పురస్కరించుకుని స్థానిక లయోలా పబ్లిక్ స్కూలులో జెండా వందన కార్యక్రమమును నిర్వహించడము జరిగినది, తదుపరి రిపబ్లిక్ డే ఆవశ్యకతను గురించి స్కూలు యాజమాన్యం వారు, వాసవి విజన్ క్లబ్ నాయకులు పిల్లలకు గణతంత్ర దినోత్సవమును గూర్చి ఉపన్యసించడమైనది, తదుపరి ఆటల పోటీలు, పలు విధములైన పోటీలలో ఉత్తీర్ణులైన పిల్లలకు బహుమతులు ప్రధానము చేయడమైనది, కార్యక్రమమునకు ప్రెసిడెంట్: లింగం పూర్ణచంద్రరావు, సెక్రటరి :మోటపోతుల కిషోర్ కుమార్, ట్రెజరర్: ధారా వెంకట సుబ్బారావు, ఐ.ఇ.సి.ఆఫీసర్: దేసు వెంకట ప్రసాదరావు, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్: పోలేపల్లి వెంకట లక్ష్మీనారాయణ, రీజియన్ చైర్ పర్సన్: నారాయణం వెంక టేశ్వర్లు, రీజియన్ సెక్రటరి: సూరే కేశవరావు, క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు: వెలుగూరి వెంకటేశ్వర్లు, పాఠశాల సెక్రటరి, కరస్పాండెంట్ పోరెడ్డి చెంచిరెడ్డి, హెడ్మాస్టర్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని చివరగా పిల్లలకు మిఠాయిలు పంచడము జరిగినది.

## సంవిధాన్ కార్యక్రమంపై బిజెపి మండల సమావేశం..!

ప్రజా భూమి, చంద్రగిరి:

చంద్రగిరి లో సం విధాన్ కార్యక్రమంపైబిజెపి మండల పార్టీ అధ్యక్షులు రాజులు గారి పురుషోత్తం రెడ్డి అధ్యక్షతనసమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగారాష్ట్ర కార్యవర్గ సభ్యులుగాలి పుష్పలతపాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డాక్టర్ బాబా అంబేద్కర్ కులమతాలకు అతీతంగా రాజ్యాంగం రచించి భారతదేశానికి అందీయడం అభినందనీయం వారి ఆశయాలకు అనుకూలంగా ఈరోజు దేశవ్యాప్తంగా సంవిధాన్ పేరుతో కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శికే. వెంకటముని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీ అభివృద్ధిని చూసి ఓర్వలేక అవాకులు చవాకులు చేస్తున్నదని మాట్లాడారు ఇకనైనా రాజ్యాంగబద్ధంగా నరేంద్ర మోడీ సేవలను కొనియాడాలని కోరారు. అలాగే ఈ కార్యక్రమంలో మాజి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి. సుబ్రహ్మణ్యం యాదవ్ ,ఎస్. మునిగంగ రెడ్డి, జిల్లా కార్యదర్శి కాయం హరినాథ్ రెడ్డి, ఎస్. దొరస్వామి, నరేష్ నాయుడు కృష్ణమూర్తి నాయుడు, మోహన రాజులు, నవీన్ కుమార్ రెడ్డి, టీవీ ప్రసాద్, మునయ్య , చందేశ్వరరెడ్డి పాల్గొన్నారు.



## సంవిధాన్ గౌరవ్ అభియాన్ రాజ్యాంగ సమ్మాన్ కార్యక్రమం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణంలోని భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు పాదర్తి ఆంజనేయులు ఆధ్వర్యంలో పట్టణం లోని హరిజనవాడ కాలనీలో బస్తీ వాసు లతో కలిసి పార్టీ శ్రేణులు సహపంక్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బస్తీ వాసులతో కలిసి అల్పా హారాన్ని స్వీకరించి వారితో వారి సమస్యలను తెలుసుకుంటూ కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా శాసనాల సరోజినీ మాట్లాడుతూ రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ అనేక సందర్భాల్లో రాజ్యాంగాన్ని అవమానించిందని. నరేంద్ర మోడీ పాలనలో రాజ్యాంగాన్ని గౌరవిస్తూ భారత సంవిధాన్ దివాస్ గా ఘనంగా జరుపుతున్నా మని. అంబేద్కర్ గొప్ప జాతీయ వారి అని, ఆయన రాజ్యాంగంలో పొందుపరిచిన అనే అంశాలను కాంగ్రెస్ పార్టీ తూట్లు పొడిచి అంబేద్కర్ అవమానించింది అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నిజమైన దళితులకు న్యాయం జరగాలని ఆయన ఆశించారని ఆయన ఆశయాలను నరేంద్ర మోడీ దేశంలో కొనసాగిస్తున్నారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అనవసర విమర్శలను ఎక్కుపెట్టి దేశ ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రవర్తించే తీరు ఆ పార్టీ విధానానికి సూచికాని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ నెంబర్ శాసనాల సరోజినినియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు జిల్లా మహిళా నాయకురాలు మధ్య లక్ష్మి, మొర్రిబోయిన చిన్నయ్య, బీజేపీ నాయకులు కార్యకర్తలు, బస్తీ వాసులు పాల్గొన్నారు.

## రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా చాటుతాం

### బిజెపి కాకినాడ జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు

ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట సాహితీ పబ్లిక్ స్కూల్ వద్ద సోమవారం భారతీయ జనతా పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ దాట్ల కృష్ణ వర్మ అధ్యక్షతన సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై బిజెపి అనుచిత వ్యాఖ్యలు చేసిందని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న తప్పుడు ఆరోపణలను తిప్పి కొట్టడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ను ఏనాడు గౌరవించలేదని విమర్శించారు. రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తరఫున తమ సత్తా చాటుతామన్నారు. రాష్ట్రంలో బిజెపి బలమైన శక్తిగా ఎదుగుతుందన్నారు. అన్నిచోట్ల తమ బీజేపీ పార్టీ ప్రభావం ఉంటుందని దానిపై ఇప్పటినుంచే కష్టపడుతున్నామన్నారు. బిజెపి జగ్గంపేట నియోజకవర్గం అధ్యక్షులు దాట్ల కృష్ణ వర్మ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి ప్రజలందరికీ ఎప్పుడో అర్థమైంది అన్నారు. గ్రామ గ్రామాన రాజ్యాంగం గురించి పూర్తి అవగాహన కల్పించే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అంబేద్కర్ యొక్క ఆశయాలను ప్రజలకు తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ప్రధాని మోదీ భారత రాజ్యాంగాన్ని, అంబేద్కర్ పాదాలకు నమస్కరించి పవిత్రమైన భగవద్గీతగా భావించి ముందుకు తీసుకెళ్తున్నారు అన్నారు. ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో మీడియా చాలా బలంగా ఉందని పత్రికలు మీడియాలో కాంగ్రెస్ పార్టీపై వచ్చే వార్తలను చూసి జనాలు నవ్వుకుంటున్నారని ఇప్పటికైనా కాంగ్రెస్ వారు తప్పిదాలను తెలుసుకోవాలన్నారు. దళితులకు సేవ చేసే ఏకైక పార్టీ బిజెపి పార్టీయేనని దేశం, రాష్ట్రవ్యాప్తంగా బిజెపిలోకి చేరికలు చూస్తుంటే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ మొత్తం ఖాళీ అయిపోయే పరిస్థితి కనిపిస్తుందని కృష్ణ వర్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గండి కొండలరావు, మట్ట మంగరాజు, డివిఎస్ రాజు, వత్సవాయి వరాల బాబు, జగ్గంపేట మండల అధ్యక్షులు పల్లా రాము, గండేపల్లి మండల అధ్యక్షులు తోరాటి వెంకన్న, గోకవరం మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, కో కన్వీనర్ కోన సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గంగరాజు, నాలుగు మండలాల నుంచి భారీ సంఖ్యలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





ప్రజాభూమి


## కుష్టు వ్యాధిపై విద్యార్థులకు అవగాహన

### - నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి- పిహెచ్సి హెచ్ఇ షఫిఉన్నిషా

ప్రజాభూమి, వేంపల్లె



జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన సందర్భంగా తాళ్లపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో విధ్యార్థులకు అవగాహన కల్పించినట్లు తాళ్లపల్లి పిహెచ్సి హెల్త్ ఎడ్యూకేటర్ షఫిఉన్నిషా అన్నారు. సోమవారం పాఠశాల ఆవరణలో కుష్టు వ్యాధి నిర్మూలనకు పలు సూచనలు చేశారు. ఆమె మాట్లాడుతూ మైకో బ్యాక్టీరియం లేప్రే బ్యాక్టీరియా వల్ల కుష్టు వ్యాధి వస్తుందన్నారు. దగ్గు, తుమ్మడం ద్వారా క్రిములు వ్యాపిస్తాయని, వ్యాధి లక్షణాలు కనిపించేందుకు 3-5 ఏళ్ల సమయం పడుతుందని తెలిపారు. స్పర్శ లేని మచ్చలు, రంగు మారిన మచ్చలు, కాళ్లు చేతుల కండరాలు బలహీనం, నొప్పిలేని పుండ్లు, కళ్లు పూర్తిగా ముసుకోక పోవడం, చెవి తమ్మెలపై బుడిపేలు ఉండడం తదితర లక్షణాలుంటే వెంటనే పరిక్ష చేయించుకోవాలని సూచించారు. ఈ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాసులురెడ్డి, ఉపాధ్యాయులు, ఏఎన్ఎం జ్యోతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కృష్ణదేవరాయలు జయంతి

### - బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్

ప్రజాభూమి, వేంపల్లె



దక్షిణ పధ్థాన్ని ఏక ఛత్రాధిపత్యంగా ఏలిన శ్రీ కృష్ణదేవరాయలు 554వ జయంతి సందర్భంగా వేంపల్లి లో బీజేపీ నాయకులు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ స్వతహాగా కన్నడిగుడు అయిన శ్రీ కృష్ణదేవ రాయలు దేశ బాషలందు తెలుగు లెస్స అని కీర్తించిన మహనీయుడు అని అన్నారు. ఆముక్త మాల్యాద గ్రందాన్ని రచించారాని చెప్పారు. ఐతే గత ప్రభుత్వం జీవో నెంబర్ 80 తీసుకువచ్చి తెలుగు మధ్యమాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేసారని అన్నారు. రాయల కాలం లో రాయలసీమ రతనాల సీమ గా వెలుగొందిందని అన్నారు. భవితరాల వారికి మన దేశ సంస్కృతి సంప్రదాయాలు గుర్తుండేలా అనేక దేవాలయాలను నిర్మించిన గొప్ప హిందూత్వవాది శ్రీ కృష్ణదేవరాయలు అని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు కె. రామచంద్రారెడ్డి, లక్ష్మిరెడ్డి, బీజేపీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొంతు సుమన్, మండల శాఖ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సునీల్ కుమార్, చరణ్ రంగారెడ్డి, ప్రసాద్, సూరి పాల్గొన్నారు.

## ఘనంగా నేషనల్ ఎలక్ట్రిషియన్ డే వేడుకలు

### ప్రైవేట్ ఎలక్ట్రిషియన్లు కలిసికట్టుగా సమస్యలను పరిష్కరించుకోవాలి

ప్రజాభూమి, పులివెందుల




ఎలక్ట్రిషియన్లు కలసికట్టుగా ఉంటూ తమ సమస్యలను పరిష్కరించుకోవాలి అని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ అన్నారు సోమవారం స్థానిక పాత మార్కెట్ లో ఉన్న కాంప్లెక్స్ లోని ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ కార్యాలయం వద్ద అసోసియే షన్ ఆధర్వంలో నేషనల్ ఎలక్ట్రిషియన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రిషియన్ల పని ఎంతో కష్టంతో కూడినదని, ఆదమరిస్తే ప్రాణాపాయం కూడా జరగొచ్చు అన్నారు. కావున జాగ్రత్తగా పని చేసుకుంటూ మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరూ భీమా కలిగి ఉండాల న్నారు. ఎలక్ట్రిషియన్ల సమస్యలు పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. అనంతరం ప్రైవేట్ ఎలక్ట్రిషియన్ అసోసియేషన్ 2025 క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిషియన్లు, ఎలక్ట్రికల్ దుకాణ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఎలక్ట్రీషియన్స్ డే

### - ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

ప్రజాభూమి, వేంపల్లె



జాతీయ ఎలక్ట్రీషియన్స్ డే ను వేంపల్లె ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం స్థానిక మొయిన్ బజార్ లో ఉన్న వీరి కార్యాలయం ముందు జెండాను ఆవిష్కరించారు. అలాగే పెద్ద ఎత్తున ఎలక్ట్రీషియన్స్ పాల్గొని ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎలక్ట్రీషియన్స్ సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని, అందుకు సమిష్టిగా కృషి చేద్దామని చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు అబ్దుల్ హాకీం, అధ్యక్షుడు మునికుమార్, కార్యదర్శి యజ్దాని, కోశాధికారి బాబా ఫకృద్దీన్ తదితరులు సభ్యులు పాల్గొన్నారు.

## వరల్డ్ చెస్ చాంపియన్షిప్ పోటిలకు శ్రీ చైతన్య హై స్కూల్ విద్యార్థులు ఎంపిక

### - ప్రతిభ చూపి పాఠశాలకు గుర్తింపు తేవాలి

### - హర్షం వ్యక్తం చేసిన కరస్పాండెంట్ బి.చక్రపాణి రెడ్డి

ప్రజాభూమి,, వేంపల్లె



వరల్డ్ స్కూల్ ఆఫ్ చెస్ చాంపియన్షిప్ పోటిలకు స్థానిక శ్రీ చైతన్య హై స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. దీంతో ఆ పాఠశాల కరస్పాండెంట్ సోమవారం విధ్యార్థులను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈనెల 17 నుంచి 21 వరకు కాకినాడ జిల్లా, పెద్దాపురం శ్రీప్రకాష్ సినర్జీ పాఠశాలలో నేషనల్ స్కూల్ ఆఫ్ చెస్ చాంపియన్షిప్ పోటిలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో తమ పాఠశాల నుంచి తలారి తనుశ్రీ, తలారి కౌసిక్ ఈ పోటీల్లో పాల్గొని విశేష ప్రతిభ కనబర్చినట్లు కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి వెల్లడించారు. అలాగే మార్చి నెల 19 నుంచి 29 వరకు సెర్బియాలో జరిగే వరల్డ్ స్కూల్ ఆఫ్ చెస్ చాంపియన్షిప్ పోటిలకు అర్హత సాధించినట్లు తెలిపారు. వీరి ప్రతిభ పట్ల కరస్పాండెంట్ నగదు బహుమతి ప్రధానం చేశారు. వీరి విజయానికి సహకరించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను అభినందించారు. విధ్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించడం హర్షణీయమన్నారు. వీరి విజయాలు పాఠశాల ప్రతిష్టను మరింత పెంచాయని, వరల్డ్ చాంపియన్షిప్ పోటిల్లో అత్యుత్తమ ప్రతిభ చూపి, పాఠశాల గుర్తింపును తేవాలని కరస్పాండెంట్ ఆకాంక్షించారు.

## ఒంటిమిట్ట కోదండ రామాలయం అభివృద్ధికి కృషి

### - యాత్రికుల వసతి పై ప్రత్యేక దృష్టి

ప్రజా భూమి ఒంటిమిట్ట:





ఆంధ్ర భద్రాద్రిగా పిలవబడే ఒంటిమిట్ట కోదండ రామాలయాన్ని దర్శించేందుకు వచ్చే భక్తుల సౌకర్యంతో పాటు అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసేందుకు అధికారులతో సమీక్ష నిర్వహించారు తిరుమల తిరుపతి దేవస్థానం ప్లానింగ్ విభాగ నిపుణుడు రాముడు,తిరుమల తిరుపతి దేవస్థానం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆర్కిటెక్చర్ విభాగం నిపుణులు సాయి పల్లవి,ఫణీంద్ర కుమార్, అధికారులతో సమీక్ష నిర్వహించారు భక్తులకు సౌకర్యం కలిగి ఉండేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించడంతోపాటు అనేక విషయాలపై శిక్షించారు పోతన సాహితిపిటి అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి శంకర్ అనేక విషయాలపై చర్చించారు వినతి పత్రం అందజేశారు ప్రధానంగా వావిలికొలను, శృంగిశైలం, చుట్టూ గిరి ప్రదర్శనకు రహదారి ఏర్పాటు రామతీర్థం అభివృద్ధి, చెరువు కట్టపై ట్యాంక్ బండ్ తరహాలో తీర్చిదిద్దుతామని చెప్పారు అన్ని రకాల ఆర్టీసీ బస్సులు చెన్నై ముంబై మార్గంలో నడిచే ఎక్స్ప్రెస్ రైళ్లతో సహా బస్టాండ్, మరియు రైల్వే స్టేషన్లోఆపాలని ప్రతిపాదన అధికారులకు పసుపులేటి శంకర్ నివేదించారు నీటి ఎద్దడి నివారించేందుకు శ్రీరామ ఎత్తిపోతల పథకం ద్వారా ఒంటిమిట్ట చెరువుకు నీటిని అందించే ఏర్పాటు ఆవశ్యకతను ప్రస్తావించారు ఆలయంలో పెళ్లిళ్లు నిర్వహించుకునేందుకు పురావస్తు శాఖ అధికారులను సంప్రదించి ఒప్పిస్తామని తెలిపారు కడప రేణిగుంట జాతీయ రహదారిలో ఒంటిమిట్టకు అటు ఇటు స్వాగతం తోరణాలు నిర్మిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏయ్ అమర్నాథ్ రెడ్డి,అనిల్ కుమార్ ప్రధాన అర్చకులు వీణ రాఘవచారులు,పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ

ప్రజాభూమి, పులివెందుల



ఇది ప్రజల ప్రభుత్వం, ప్రజల మంచి కోరే ప్రభుత్వం పాలనను ప్రజల ముంగిటికి తీసుకువచ్చిన మంచి ప్రభుత్వం ప్రజలకు ఏ సమస్యలు ఉన్నా నేరుగా వచ్చి చెప్పుకుని,పరిష్కరించుకునేలా ముఖ్యమం త్రి చంద్రబాబు అన్ని నియోజకవర్గాల్లో గ్రీవెన్స్ ప్రజావేదిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ మేరకు మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యా లయంలో నిర్వహించిన గ్రీవెన్స్ - ప్రజా వేదిక కార్యక్రమంలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రం నలుమూల నుంచి తరలివచ్చిన వివిధ వర్గాల ప్రజలతో మమేకమై, వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వివిధ సమస్యలపై వచ్చిన ప్రజలు ఇచ్చిన అర్జీలను పరిశీలించి సమస్యలను పరిష్కరించే విధంగా చరవాణిలో సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్య లను వరిష్కరింవజేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతిక్షణం ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన అజెండాగా కూటమి ప్రభుత్వం ముందడు గు వేస్తుందని ఆయన తెలిపారు.

## యువగళం పాదయాత్రకు రెండు సంవత్సరాలు

### టిడిపి నాయకులతో కలసి కేక్ కట్ చేసిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



యువగళం పాదయాత్రకు జనవరి 27 తేదీ రెండేళ్ల క్రితం యువగళం తొలి అడుగు పడింది. ఎన్ని ఆటంకాలు ఎదురైనా, ఇబ్బందులు సృష్టించినా, అడ్డుకోవాలని కుట్రలు పన్నినా,జనమే బలమై, బలగమై యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర జైత్రయాత్రగా నడిపించారు అని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో యువగళం వార్షికోత్సవ వేడుకల ను టిడిపి నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు. యువగలం పాదయాత్ర రెండవ వార్షికోత్స వం సందర్భంగా కార్యాలయంలో కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం లో యువగలం పాదయాత్రను అడ్డుకునేందుకు ప్రభుత్వ ఎన్నో కుట్రలు పండినప్పటికీ ప్రజా భలేమే ధ్యేయంగా యువ నాయకుడు నారా లోకేష్ ముందుకు సాగారు అన్నారు. ఆయనతో పాటు వందల మంది యువకులు యువగళంలో పాల్గొని ఆయనకు తోడుగా నిలిచారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు నారా లోకేష్ తన సాయి శక్తుల కృషి చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యువత కోసం నారా లోకేష్ ముందడుగు వేస్తున్నారు అన్నారు. ఇప్పటికే ఎన్నో కంపెనీలతో మాట్లాడి మన రాష్ట్రంలో పెట్టేందుకు ఒప్పందాలు కుదుర్చుకున్నా రు అన్నారు. ఈ కంపెనీలు మన రాష్ట్రంలోకి వస్తే నిరుద్యోగ సమస్య తగ్గుతుందన్నారు.

## విద్యార్థులకు యస్.యస్.సి స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాభూమి, పులివెందుల





పదవ తరగతి విద్యార్థులు సులభంగా ఉత్తీర్ణులు కావడానికి ఎస్ టి యు ఏపీ అకాడమిక్ కమిటీ తయారు చేసిన ఎస్ఎస్సి స్టడీ మెటీరియల్ ను రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి అంగడి నాగేంద్ర,జిల్లా ఉపాధ్యక్షులు కె.విజయ్ భాస్కర్ రెడ్డి జిల్లా అకడమిక్ కన్వీనర్ విజయవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పులివెందుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బి.టెక్ రవి (మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ) సోదరుడు మారెడ్డి మాధవరెడ్డి సౌజన్యంతో సింహాద్రిపు రం మండలంలోని ఎనిమిది ఉన్నత పాఠశాల లలోని 300 మంది విద్యార్థుల కు సింహాద్రిపురం మండల విద్యాశాఖధి కారులు 1,2 యం.ఓబు లేసు ప్రభుదాస్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయు లు,ఉపాధ్యాయ బృందం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు ఎస్టీయూ ఏపీ అకాడమిక్ కమిటీ వారు తయారుచేసిన స్టడీ మెటీరియల్ ఎంతో ఉపయోగకరంగా ఉందని,ఇందులో అన్ని సబ్జెక్టు లకు సంబంధించి అకాడమిక్ స్టాండర్డ ప్రకారం తక్కువ సమయంలో ఎక్కువ మార్కులు మరియు కనీస మార్కులు పొందేలా ముఖ్యమైన ప్రశ్నలు సమాధానాలతో రూపొందించడం జరిగిందని, ఏ బి సి డి గ్రేడ్ విద్యార్థులకు అందరికీ ఎంతో ఉపయోగకరంగా కలదని పేర్కొన్నారు. వచ్చే ఎస్ఎస్సి ఫలితాల్లో 100% ఫలితాలు సాధించడానికి అందరూ కృషి చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమం లో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపా ధ్యాయులు,ఎస్ టి యు నాయకులు అంగడి నాగేంద్ర, కె . విజయ భాస్కర్ రెడ్డి,కె.విజయవర్ధన్ రెడ్డి, సి.జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## తులసి రెడ్డిని కలిసిన మదనపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజాభూమి, వేంపల్లె



మదనపల్లె కు చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సింగం రామకృష్ణా రెడ్డి, ఆయన అనుచరులు సోమవారం వేంపల్లి లో రాజ్యసభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం మదనపల్లి నియోజకవర్గం లో, అన్నమయ్య జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పురోగతికి తీసుకోవలసిన చర్యలపై చర్చించారు. వైకాపా పార్టీ రోజు రోజుకూ బలహీన పడుతోందనీ, అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పై ప్రజలకు భ్రమలు తొలగి పోయాయని, కాంగ్రెస్ బలపడేందుకు ఇది సరైన సమయమని తులసి రెడ్డి మదనపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్

ప్రజాభూమి ముద్దనూరు



స్థానిక ఆర్అండ్ బి గెస్ట్ హౌస్(ప్రత్యేక అతిథులకు కేటాయించిన వసతి గృహం) కొన్ని సంవత్స రాలుగా నిరుపయోగంగా ఉంది. కొన్ని సంవత్సరాలు క్రితం స్థానిక గెస్ట్ హౌస్ కొండాపురం, ముద్దనూరు మండలాలకు విజిట్ చేయడానికి, ప్రత్యేక అధికారులు కానీ, ప్రజా ప్రతినిధులు కానీ విజిట్ చేసి ఈ బంగ్లాలోనే సంబంధిత ప్రభుత్వ కార్య క్రమాలు, ప్రజా ప్రతినిధులుప్రజల సమస్యల పరిష్కారాన్ని చర్చించుకుని వెళ్లేవారు. అలాగే ఉభయ రాష్ట్రాలు ఒక్కటిగా ఉన్నప్పుడు ఎంపీలు, ఎమ్మెల్యేలు, రాజధానికి వెళ్లాలంటే టైం లేట్ అయితే ఇక్కడే కొద్దిసేపు కూర్చుని స్థానిక నాయకులతో మాట్లాడి వెళ్లేవారు. అలాంటి గెస్ట్ హౌస్ నేడు లోపలి గోడలు పగుళ్లు పారి ఫ్లోర్ పై వేసిన బండలు, అనిగి అప్ అండ్ డౌన్ గా ఉంటూ నడిచే దానికి వీలు లేకుండా, వాటర్ సౌకర్యం లేకుండా నిరుపయోగంగా ఉందంటే ఎవరు కారణం? దాదాపు 60 లక్షల ఒప్పందాలతో ఆనాడు చేసిన గుత్తేదారుల నాణ్యత లోపమా? అదే ఆవరణంలో కార్యాలయం ఉన్న పర్యవేక్షణ చేయని గత అధికారుల నిర్లక్ష్యమా? అది వారి విజ్ఞతకే వదిలేద్దాం!

## దక్షిణ భారత ఏక చత్రాధిపతి శ్రీకృష్ణదేవరాయలు

### - జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె

దక్షిణ భారత ఏక చత్రాధిపతి శ్రీకృష్ణదేవరాయలు అని పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు డా దాసరి రవిశంకర్ కొనియాడారు. సోమవారం శ్రీకృష్ణదేవరాయలు జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దాసరి రవిశంకర్ మాట్లాడుతూ దేశ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడిన మహనీయుడు శ్రీకృష్ణదేవరాయలు అని, దేశ భాషలందు తెలుగు లెస్స అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు నాగ మల్లికార్జున, మహబూబ్ బాషా, మహేష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## హరినాథ్ కుటుంబాన్ని పరామర్శించిన టిడిపి నాయకులు

ప్రజాభూమి, ముదిగుబ్బ



ముదిగుబ్బ మండలంలోని మంగళమాదక గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త సాకే హరినాథ్ అంత్యక్రియలకు టిడిపి నాయకులు హాజరై ఘన నివాళులర్పించి వారి కుటుంబాన్ని ఓదార్చారు. ఆదివారం రాత్రి పోదరాళ్లపల్లి వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పిన ప్రమాదంలో హరినాథ్(31) మృతి చెందారు. విషయం తెలుసుకున్న ధర్మవరం టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మండల టిడిపి నాయకులు తుమ్మల మనోహర్ నాయుడు, కరణం ప్రభాకర్ నాయుడు హరినాథ్ తండ్రి మాజీ సర్పంచ్ కేశవయ్యను పరామర్శించారు. మృతుని కుటుంబానికి పార్టీ అండదండలు ఎప్పుడూ ఉంటాయని శ్రీరామ్ చెప్పినట్లు చెప్పారు.

## ఉత్తమ సేవ పురస్కార గ్రహీత కు అభినందనలు వెల్లువ

ప్రజాభూమి, రాప్తాడు :



గ్రామీణ ప్రాంత ప్రజలకు, రైతులకు మంచి సేవలు అందించినందుకు ప్రభుత్వ అధికారులు రిపబ్లిక్ డే సందర్భంగా స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ గా విధులు నిర్వహిస్తున్న కరు ణాకర్ ను ఉత్తమ సేవా పురస్కార గ్రహీతగా ఎంపిక చేసి కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తాసి ల్దార్ విజయకుమారి, కార్యాలయ సిబ్బంది, తెదేపా నాయకులు ఆర్ ఐ కరుణాకర్ కు శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేసి మిఠాయిలు పంచిపెట్టారు ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లా డుతూ మరిన్ని సేవలు రైతులకు, ప్రజలకు విస్తృతంగా అందించాలని సూచించారు. అనంతరం ఆర్ ఐ కరుణాకర్ మాట్లాడుతూ ఉత్తమ సేవా పురస్కారానికి ఎంపిక చేసిన ఉన్నతాధికారులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు, నరేష్ ,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## రుణాల కోసం దరఖాస్తు చేసుకోండి

### -మండలానికి 65 యూనిట్లు మంజూరు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రభుత్వం నుండి రుణాలు పొందేందుకు హిందూపురం రూరల్ మండలానికి 65 యూనిట్లు మంజూరైనట్లు హిందూపురం మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరస్వతి తెలిపారు. ఇందులో బీసీ కార్పొరేషన్ ద్వారా 41 యూనిట్లు, కాపు కార్పొరేషన్ కు పది యూనిట్లు మంజూరు కాగా ఇతరులకు 14 యూనిట్లు మంజూరైనట్లు తెలిపారు. ఇతరుల కింద ఈ బిసి, కమ్మ, రెడ్డి, ఆర్యవైశ్య కులాలకు చెందిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తులు పూర్తిగా ఆన్ లైన్ లో చేసుకోవాల్సి ఉంటుందని ఆమె తెలిపారు. దరఖాసుదారుడు ఏపీఓబి ఎంఎంఎస్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆసక్తి, అర్హత ఉన్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

## వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలన్ని కలెక్టర్కు వినతి

ప్రజాభూమి,రాప్తాడు :



వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని వాల్మీకి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుర్లపల్లి మోహన్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్కు వాల్మీకి సంఘం నాయకులు వినతి పత్రాన్ని అందించారు .ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు మోహన్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాండ్లకోసే కేశవ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని పోరాటం చేస్తూనే ఉన్నామని ప్రభుత్వాలు కంటి తుడుపు చర్యగా హామీలు ఇస్తూ మభ్యపెడుతున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాల్మీకి బోయలను ఎస్టిలో చేర్చాలని లేనిపక్షంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని తెలిపారు అనంతరం రాష్ట్ర అధ్యక్షులు బంగారు కృష్ణమూర్తి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందించారు . ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు ధనుంజయ ,తలారి అక్కులప్ప ,మందల హర్షవర్ధన్ ,మద్దిలేటి,అంజి ,ఉప్పరపల్లి మంజు స్వర్ణక్క పాల్గొన్నారు .

## రోడ్డు భద్రతపై "అనంత"లో వాకథాన్

**- జాతీయ రోడ్డు భద్రతా మాసం-2025 సందర్భంగా కార్యక్రమం నిర్వహణ**

**- పాల్గొన్న జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు**

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము



జాతీయ రోడ్డు భద్రతా మాసం-2025ను ఈ నెల 16వ తేదీ నుంచి ఫిబ్రవరి 15 వరకు జరుపుకుంటున్న సందర్భంగా సోమవారం అనంతపురం నగరంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో వాకథాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ వీర్రాజు నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా నగరంలోని కేఎస్ఆర్ కాలేజ్ నుంచి వాకథాన్ ప్రారంభమై, టవర్ క్లాక్ వరకు కొనసాగింది. అక్కడ వాకథాన్ లో పాల్గొన్నవారు మానవ హారం ఏర్పాటు చేసి, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్, జేఎన్‌టీయూ ప్రిన్సిపాల్ సమక్షంలో రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ, డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వినియోగం వల్ల కలిగే ప్రమాదాలు, టూ-వీలర్ నడిపేటప్పుడు హెల్మెట్ ధారణ ప్రాధాన్యత వంటి అంశాలపై మాట్లాడారు. జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ రోడ్డు భద్రతా అవసరం ప్రాముఖ్యతను వివరించారు. జాతీయ రోడ్డు భద్రతా నెల-2025ను ఈనెల 16వ తేదీ నుంచి ఫిబ్రవరి 15 వరకు జరుపుకుంటున్నామని, రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలన్నారు. డిటిసి వీర్రాజు మాట్లాడుతూ, ఈ వాకథాన్ రోడ్డు భద్రతపై అవగాహన కలిగించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించడానికి ప్రతి ఒక్కరి బాధ్యతను గుర్తు చేసిందన్నారు. కేఎస్ఆర్ కాలేజ్ ఎన్సీసీ కేడెట్లు, జేఎన్‌టీయూ కాలేజ్ ఎన్ఎస్ఎస్ కేడెట్లు, పోలీస్ శాఖ అధికారులు, డ్రైవింగ్ స్కూల్ విద్యార్థులు, శిక్షకులు, ఆర్డీటీ, కార్డ్ అనే స్వచ్ఛంద సంస్థలు, ఆటోమొబైల్ డీలర్లు, రవాణా శాఖ అధికారులు వాకథాన్ లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఓలు బి. సురేష్ నాయుడు, ఎస్. రమేష్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు (ఎంవీఐలు) డి. శ్రీనివాసులు, వై.సునీత, డి.మనోహర్ రెడ్డి, జె.శ్రీనివాసులు, సి.రఘునాథ్, సి.లహరి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రయోగాత్మక విద్యను నేర్పించడం అభినందనీయం-పాంచజన్యలో సంచార నక్షత్ర శాల ప్రారంభం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



రోజురోజుకు మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావడానికి పాంజ జన్య బ్రిలియంట్ ఉన్నత పాఠశాల తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి గంగప్ప పేర్కొన్నారు. విద్యార్థులకు ప్రయోగాత్మక విద్యను అందించేందుకు ముందుకు రావడం ఎంతో గొప్ప విషయమని కొనియాడారు. సోమవారం పాఠశాలలో ప్రయోగాత్మక విద్యను అందించేందుకు ఏర్పాటు చేసిన సంచార నక్షత్రశాలను ఎంఈఓ తో పాటు పాఠశాల అధ్యక్షులు పిఎస్ శ్రీనివాసులు, కరస్పాండెంట్ నందకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు మాట్లాడుతూ, ఉపాధ్యాయులు పాఠ్యాంశాలను ఎంత విపులంగా వివరించినప్పటికీ, విద్యార్థులకు అదే అంశాన్ని నమూనాల ద్వారా, చిత్రాల ద్వారా చూపించినట్లయితే వారి మనసులో చిరకాలం గుర్తుండిపోవడమే కాకుండా ఇతరులకు కూడా తెలియజేసే స్థాయికి ఎదుగుతారని పేర్కొన్నారు. అందుకు అనుగుణంగానే పాఠశాలలో సంచార నక్షత్రశాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భూమి ఆవిర్భావం, నక్షత్రాల పుట్టుక, గ్రహాల కదలికలు, సూర్యచంద్రుల ప్రభావము, గ్రహణాల ప్రభావము, ఇస్రో పనితీరు, తయారీ విధానము, విశ్వంలో జరిగే అద్భుతాలను కళ్ళకు కట్టినట్లుగా చూపిస్తూ మరో లోకంలో సంచరిస్తున్నామా అన్న అనుభూతిని విద్యార్థులలో కలుగజేసే రీతిలో ఈ నక్షత్ర శాలను రూపొందించడం జరిగిం దన్నారు. 1 వ తరగతి నుండి 10వ తరగతి వరకు వారి స్థాయి బట్టి పాఠ్య విషయాలను వివ రించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాయత్రి, పరిపాలన అధికారి భాస్కర్, సూపరింటెండెంట్ విజయేంద్ర, సహ ప్రధానో పాధ్యా యులు శశికళ, సతీష్ కుమార్, షేక్ అబ్దుల్ రజాక్ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు నోటిఫికేషన్

**-ఈ నెల 30న ప్రత్యేక సమావేశం -ఫిబ్రవరి 3న చైర్మన్ ఎన్నిక**

**-డిఈ రమేష్ ఎన్నిక లాంఛనమేనా....**

ప్రజాభూమి, హిందూపురం టౌన్





అదిగో, ఇదిగో అంటూ ఊరించిన హిందూపురం మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు ఎట్టకేలకు నోటిఫికేషన్ జారీ అయింది. ఈ నెల 30వ తేదీన చైర్మన్ ఎన్నిక కోసం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి, ఫిబ్రవరి 3వ తేదీన చైర్మన్ ను ఎన్నుకోవాలని ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు సంబంధించి ఇప్పటికే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు ఏర్పాట్లు ప్రారంభించారు. కాగా మున్సిపల్ సాధారణ ఎన్నికల సమయంలో హిందూపురం మున్సిపాలిటీలో మొత్తం 38 వార్డులు ఉండగా అప్పట్లో అధికార వైకాపా ఏకంగా 30 స్థానాల్లో గెలుపొందగా ఆరు స్థానాల్లో తెలుగుదేశం, చెరొకటి వార్డుల్లో బిజెపి, ఎంఐఎం పార్టీల అభ్యర్థులు విజయం సాధించారు. అప్పట్లో వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉండడంతో బీసీ వర్గానికి చెందిన ఇంద్రజను మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నుకున్నారు. అయితే గత ఎనిమిది నెలల క్రితం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో అధికార మార్పిడి జరగడంతో హిందూపురం మున్సిపాలిటీలో కూడా కౌన్సిలర్లు పార్టీ మారారు. ఏకంగా 10 మంది వైకాపాకు చెందిన కౌన్సిలర్లు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. గత రెండు నెలల క్రితమే మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు నోటిఫికేషన్ వస్తుందని భావించిన అధికార పార్టీ నేతలు కౌన్సిలర్లను క్యాంపు పేరిట ఇతర ప్రాంతాలకు తరలించారు. అయితే తుఫాన్ తాకిడి కారణంగా చైర్మన్ ఎన్నిక వాయిదా పడింది. ఈ నేపథ్యంలో వరుసగా మూడు సమావేశాలు నిర్వహించకపోవడం, మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు తదితర వాటికి కౌన్సిల్ ఆమోదం అవసరం ఉండడంతో రాష్ట్ర ప్రభుత్వం అప్పట్లో పరిపాలన సౌలభ్యం, ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా వైకాపాకు చెందిన వైస్ చైర్మన్ బలరామిరెడ్డిని మున్సిపల్ డెలిగేట్ చైర్మన్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇదిలా ఉండగా ప్రస్తుతం 38 స్థానాలకు గాను మున్సిపాలిటీలో 20 స్థానాల్లో కూటమి అభ్యర్థులు మెజార్టీలో ఉండగా ఎమ్మెల్యే, ఎంపీ ఓటుతో తెలుగుదేశం పార్టీకి స్పష్టమైన ఆధిక్యత ఉంది. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని పావులు కలిపి వైకాపా కౌన్సిలర్లను టిడిపి వైపుకు తిప్పుకోవడంలో సఫలీకృతులయ్యారు. ఎలాగైనా ఆరో వార్డు తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్, టిడిపి నాయకులు డిఈ రమేష్ కుమార్ ను మున్సిపల్ చైర్మన్ చేయాలని ఆ పార్టీ నాయకులు పావులు కదుపుతున్నారు. ఎలాంటి అడ్డంకులు లేకపోతే రమేష్ కుమార్ ఎన్నిక లాంఛనమేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇకపోతే ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు చైర్మన్ ఎన్నికకు స్థానిక మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ నెల 30వ తేదీన కౌన్సిలర్లతోపాటు ఎక్స్ అఫీషియో సభ్యులతో మున్సిపల్ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహిస్తారు. అనంతరం ఫిబ్రవరి 3వ తేదీన నిబంధనల మేరకు చేతులెత్తే పద్ధతి ద్వారా చైర్మన్ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఏదేమైనా మరో నాలుగు రోజులు సమయం మాత్రమే చైర్మన్ ఎన్నికకు ఉండడంతో తెలుగుదేశం పార్టీలో ఒక్కసారిగా హడావుడి మొదలైంది. ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాలతో వ్యక్తిగత కార్యదర్శి తమ పార్టీ కౌన్సిలర్లను కాపాడుకోవడంపై దృష్టి సారించారు. అన్ని సజావుగా జరిగితే మున్సిపల్ చైర్మన్ గా డి ఈ రమేష్ కుమార్ ఎన్నిక లాంఛనమే.

## లైనింగ్ పనులు నిలిపివేసి ఆయకట్టుకు నీరందించాలి

**- ఫిబ్రవరి 4న హంద్రీనీవా కార్యాలయం వద్ద ధర్నా**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ వెల్లడి**

ప్రజాభూమి, అనంతపురము



హంద్రీనీవా కాలువకు చేపట్టిన లైనింగ్ పనులు నిలుపుదల చేసి ఆయకట్టుకు నీరు అందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ తో ఫిబ్రవరి 4వ తేదీన స్థానిక హంద్రీనీవా కార్యాలయం వద్ద సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీష్, ఇతర వామపక్ష పార్టీలు నాయకులతో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. సోమవారం సిపిఐ పార్టీ ప్రధాన కార్యాలయంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సి. జాఫర్ మాట్లాడుతూ, రాయలసీమ జిల్లాకు వరప్రసాదిని అయిన హంద్రీ నీవా పథకాన్ని ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. గతంలో పామిడిలో జరిగిన సమావేశంలో చంద్రబాబు నాయుడు 6 వేల క్యూసెక్కుల నీరు పెంచుతామని చెప్పారని, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 10 వేల క్యూసెక్కుల నీటిని అందిస్తామని హామీ ఇచ్చారు అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు వచ్చిన తర్వాత రాయలసీమ జిల్లాకు 6 లక్షల 4 వేల ఎకరాలకు సాగునీరు, తాగునీరు ఇచ్చే పథకాన్ని తీసుకొని రావడం జరిగిందన్నారు. ఇందులో ఉమ్మడి అనంతపూర్ జిల్లాలో 3 లక్షల 45 వేలు ఎకరాలకు సాగునీరు, తాగునీరు ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టామని సీఎం తెలిపారన్నారు. ఈ విషయంపై ప్రభుత్వాలు సరైన పద్ధతిలో ప్రయత్నం చేయలేదని ఆయన విమర్శించారు. రాయలసీమ జిల్లా కరువు ప్రాంతంతో కూడుకున్నదని వర్షాభావం సరిగా లేక ఇక్కడి రైతులు వేరే ప్రాంతాలకు వలస పోతున్నార న్నారు. రైతులు వలసలు పోకుండా కాపాడాలంటే సమృద్ధిగా నీరు ఇవ్వాలన్నారు. 40 టీఎంసీ నీటి నిల్వకుస్వర్గీయ ఎన్టీ రామారావు నిర్మాణం చేశారన్నారు. ప్రముఖ ఇంజనీర్ శివరామకృష్ణయ్య రూపకల్పన చేయడం జరిగిందని గుర్తు చేశారు. ప్రస్తుతం 30 లక్షల మందికి తాగునీరు ఇవ్వడానికి, మూడు లక్షల 45 వేల ఎకరాలకు సాగునీరు ఇవ్వడంలో నత్త నడక నడుస్తోంది అన్నారు. కోనసీమ జిల్లాల్లో పట్టిసీమ ప్రాజెక్టు ఒక సంవత్సరంలో కట్టడం జరుగుతుం దన్నారు. అలాగే రాయలసీమ జిల్లాకు సంబంధించి తుంగభద్ర, హంద్రీనీవా ప్రాజెక్టులకు యుద్ధప్రాతిపదిక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం లైనింగ్ పనులు చేపడుతున్నారని ద్వారా 10వేల క్యూసెక్కుల నీరు కాలువ వెడల్పు చేయకుండా ఏ విధంగా అందిస్తారని పేర్కొన్నారు. మల్యాల నుంచి 12 పంప్ సెట్లకు కాను 6 పంప్ సెట్లు పనిచేస్తోందన్నారు. వెంటనే లైనింగ్ పనులు ఆపి అయ కట్టు ద్వారా తక్షణమే పిల్ల కాలవలు త్రవ్వి నీరు అందించాలని డిమాండ్ చేశారు. అలాగే ఇళ్ల స్థలాలకు సంబంధించి జనవరి 27 నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకు ఇంటి పట్టాలు దరఖాస్తులు పూర్తి చేసి పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. విద్యుత్ ఒప్పందాలపై ప్రభుత్వం తక్షణం తగిన చర్యలు తీసుకోవాలని, అమిత్ షా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ను కించపరుస్తూ మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తూ.. వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శులు పి.నారాయణస్వామి, సి.మల్లికార్జున, వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి, బి.కేశవరెడ్డి, నగర కార్యదర్శి ఎన్.శ్రీరాములు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. గోపాల్, ఎండి. సంజీవప్ప, పి . రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ అవధూత నిరంజన గురురంగ స్వామి89వ ఆరాధన మహోత్సవం

ప్రజాభూమి, పుట్లూరు

పుట్లూరు మండలంలోని ఎస్ తిమ్మాపురం గ్రామం నందు ఈ నెల 29వ తేదీ శ్రీశ్రీశ్రీ గురురంగ స్వామి 89వ ఆరాధన మహోత్సవం నిర్వహిస్తున్నట్లు గ్రామ ప్రజలు తెలిపారు. 29వ తేదీ బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు అవధూత శ్రీ నిరంజన గురు రంగస్వామి వారి గ్రామోత్సవం నిర్వహించబడును. తరువాత శ్రీ విఘ్నేశ్వర భజన బృందం కొనుగుంటపల్లి వారిచే భజన కార్యక్రమం నిర్వహిస్తున్నందున భక్తాజులందరూ విచ్చేసి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులగు దురని గ్రామస్తులు తెలిపారు. అదే రోజు గ్రామంలో ట్రాక్టర్ తో రివర్స్ పంద్యాలు నిర్వహించడం జరుగుతుందని హిందీలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి పదివేల రూపాయలు, ద్వితీయ బహుమతి 5000 రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. అలాగే అదే రోజు భక్త చింతామణి పూర్తి నాటకం నిర్వహించడం జరుగుతుందన్నారు. 29వ తేదీ మరియు 30వ తేదీ రెండు రోజులు అన్నదానం నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

## విజయ నగర్ కాలనీలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణంకు శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే పులివర్తి నాని..!

### - సుమారు 2కోట్ల 80 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే..

ప్రజా భూమి,చంద్రగిరి:



చంద్రగిరి పట్టణంలోని విజయ నగర్ కాలనీలో సుమారు ఇరవై సంవత్సరాల సమస్యకు పరిష్కారం చూపిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని.కాలనీలో మురుగు నీటి పారుదల వ్యవస్థ నిర్మాణంకు శిలాఫలకాన్ని ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే పులివర్తి నానికి అర్చకులు,కాలనీ ప్రజలు హారతులు పట్టి, పుష్ప గుచ్చాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వినాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయనగర్ కాలనీలో సుమారు 2కోట్ల 80 లక్షల రూపాయలతో మురుగు నీటి పారు దల వ్యవస్థ నిర్మాణ పనులకు అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులతో కలిసి శిలా ఫలకాన్ని ఆవిష్కరించి, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే ఎలక్షన్ సమయంలో చంద్రగిరి పట్టణం విజయనగర్ కాలనీలో పర్యటించినప్పుడు కాలనీలోని పలు సమస్యలను గత పాలకులు, అధికారులు ఎన్ని అర్జీలు ఇచ్చిన పట్టించుకోలేదని వాపోయారు. కానీ ప్రస్తుత ఎమ్మెల్యే పులివర్తి నాని గెలిచిన కొన్ని రోజులలోనే కాలనీలోని సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు. అనంతరం కాలనీవాసులు మాట్లాడుతూ ఎలక్షన్ సమయంలో మాకు ఇచ్చిన మాటను నెరవేర్చినం దుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఎమ్మెల్యే పులివర్తి నానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం పనులు 2 నెలలలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఎమ్మెల్యే ఆదేశించారు.పార్టీలకు అతీతంగా అభివృద్ధికి సహకరించాలని విజయ నగర్ కాలనీ వాసులను కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేఖర్, తహసిల్దార్ శివరామ సుబ్బయ్య, మండల స్థాయిఅధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు తో పాటు మండల పార్టీ అధ్యక్షుడు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్. గౌస్ బాషా, మండల ప్రధాన కార్యదర్శి కొండూరు ప్రవీణ్ రాయల్, నాయకులు వి. రమేష్ రెడ్డి, తిరుపతి రూరల్ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి,కుమార్ రాజా రెడ్డి,గిరిధర్ రెడ్డి, ఎ.జి.పల్లి బాల, సక్కూరి ధనుంజయ రెడ్డి, మొక్కల చంద్రశేఖర్ రెడ్డి,డిష్ గోపి నాథ్, కాపు వీధి సునీల్,రాజులు గారి వినోద్ కుమార్ రెడ్డి,తులసి రెడ్డి,ఉగ్రాణంగురునాథ్ రెడ్డి, మునిరత్నం రాయల్, మంగాపురం భాస్కర్, మన్సూర్, రాజారాయల్, టైలర్ శంకర్, కేకే మూర్తి, హుస్సేన్, హరి, బుజ్జి, గ్యాస్ నాగరాజ పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. and Published from H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. Editor : K.PURUSHOTHAMA KUMAR. Cell :9110780469/ 9502116677